శ్రీ బి. శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ఈ జూనియర్ కాలేజెస్ స్టాఫింగ్ పాటర్న్ చెప్పాను. ఈ స్టాఫింగ్ పాటర్న్‌లో హెడ్ మాస్టర్సు ఉండదు. హెడ్ మాస్టర్సులేనప్పుడు ఆ పోస్టులు వుండివుంటే వాళ్ళకు యీ అవకాశం వచ్చి వుండేది. అదిలేదు కాబట్టి వాళ్ళకు ఆ అవకాశం పోయింది అని అంటే నేను హెల్ప్ చేయలేను. ఈ స్టాఫింగ్ పాటర్న్‌లో హెడ్ మాస్టర్సు పోస్టులులేవు. భూగర్భం కంటిన్యూ చేయాలనుకున్న మాట నిజమే. తరువాత, యీ పోస్టుల అవసరంలేదను కోవడం జరిగింది. జూనియర్ కాలేజ్ స్టాఫింగు పాటర్న్ నుంచి హెడ్ మాస్టర్ పోస్టు ఎలిమినేట్ చేశారు. వారికి కావాలని ప్రత్యేకంగా హోర్డుమీవ్ కలిగించవలేమీలేదు. మాకు ఇబ్బంది వచ్చింది అంటే నేను దానికేమి చెప్పలేను.

Mr. Speaker: Now, the hon. Minister for Co-operation will move the Demand under Co-operation.

ANNUAL FINANCIAL STATMENT (BUDGET) FOR 1972-73
VOTING OF DEMANDS FOR GRANTS
DEMAND No. XXIII-CO-OPERATION-Rs. 2,67,83,000.

Sri B. Subba Rao :—Sir, on the recommendation of the Governor, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 2,67,83,000 under demand No. XXIII - Co-operation."

Mr. Speaker :—Motion moved.

Sri M. Nagi Reddy :—Sir, I beg to move :

"To reduce the allotment of Rs. 2,67,83,000 for Co-operation by Rs. 100

గుంటూరు జిల్లా వల్లూరు తాలుకాలోని వెల్దుర్తి, మాచెర్ల, కారంపూడి ఫిర్కాల ప్రజలు తీవ్రకాలీక, సుబ్బితులకు గురైనప్పటికి భూమి తనఖా బ్యాంకు వారు నిర్బంధంగా అప్పుల వసూళ్ళకు పూనుకున్నా ప్రభుత్వం నిర్బంధము చేయుటకు పూనుకోనందులకు—

Sri A. Sreeramulu :—Sir, I beg to move :

"To reduce the allotment of Rs. 2,67,83,000 for Co-operation by Rs. 100

("To spotlight attention on the failure of the consumer co-operatives — domination of the rural rich in credit institutions.) — the misuse of funds in various institutions.)

Sri Md. Rajabali :—Sir, I beg to move :

"To reduce the allotment of Rs. 2,67,83,000 for Co-operation by Rs. 100

సహకార కేంద్ర బ్యాంకులలో జరుగుతున్న ద్రవ్య దుర్వినియోగాన్ని అదుపులో వుంచలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా—

Sri B. Rama Sarma :—Sir, I beg to move:

"To reduce the allotment of Rs. 2,67,83,000 for Co-operation by Rs. 100

కోఆపరేటివ్ మార్ట్‌గేజ్ బ్యాంకు ద్వారా రైతులకు ఎక్కువగా అప్పులు అందే సౌకర్యం కల్పించక అవసరమైన రూల్సులలో పండ్ల వరకడి అప్పులు లభించక బాధపడుతున్న రైతుల యిబ్బందులు గమనించని ప్రభుత్వ చర్యకు నిరసనగా—

Mr. Speaker :—Cut motions moved.

(శ్రీ) బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఈ రోజు మన వద్ద రెండు గ్రంథాలు ఉన్నాయి. ఒకటి—మినిస్టర్ గారు యిచ్చినటువంటి స్పీచ్ ; రెండు—డిపార్టు మెంటువారు, డెప్యూటీ గవర్నర్ ఆఫ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇక్కడ జరిపిన చర్చలు. ఈ రెండు గ్రంథాలూ చూస్తే ఒకదానికీ ఎక్కడా కుదిరిక ఉన్నట్లు లేదు. రెండు గ్రంథాలూ పరస్పర వైరుధ్యాలతో ఉన్నట్లుగా కనబడుతున్నది. కాని, మన ఆంధ్ర దేశంలో ప్రత్యేకించి యీ సహకారోద్యమానికి ఒక ప్రత్యేకత ఉన్నది. ఈ ఉద్యమం మొట్టమొదట చాలా విచిత్రమైన పరిస్థితులలో ప్రారంభమైనది. ఆ రోజులలో బ్రిటిష్ ప్రభుత్వం కో-ఆపరేటివ్ సంస్థలను ప్రోత్సహించడంగాని, కో-ఆపరేటివ్ సంస్థలను ప్రోత్సహించే వారిని ప్రోత్సహించడం గాని చేయలేదు. అది కేవలం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు తలచి, ఆ రోజు, కో-ఆపరేటివ్ సంస్థలకు వ్యతిరేకంగానే ప్రవర్తిస్తూ వచ్చారు. కాని, కొన్ని విరుద్ధమైన పరిస్థితులలో మహా పురుషులు, పుణ్య పురుషులు వేమవరపు రామదాసు పంతులుగారు, కళా వెంకట్రావుగారు, పాలకోడేటి గురుమూర్తిగారు, డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ప్రజలమండి వచ్చిన పేర్లతో, ఆ డబ్బుతో యీ సంస్థలను వారు సృష్టించారు. అటువంటి మహా సంస్థకు యీ రోజున యిటువంటి దుర్గతి పట్టిందా ? దీనిలోని కొన్ని విషయాలమ గమనిస్తే చాలు ఎట్టువంటి పరిస్థితి నెలకొన్నదీ తెలుస్తుంది. సంతృప్తి పడవలసిన అవసరం గాని, సంతోషపడవలసిన అవసరం గాని వీటిలేకపోవడం మీకు మనవి చేస్తున్నాను. కాకపోతే, యీ రోజు యీ ఉద్యమం అంతా పాడు చేతుల్లో పడింది ? అనేది మనం ఆలోచించాలి. ఆ విషయాన్ని యీ స్థితప్రజ్ఞాన్ని అయిన తరువాత సభవారికి అర్థం అవుతుందని అనుకుంటున్నాను. మన రాష్ట్రంలో యీ ఉద్యమానికి ఎందుకు యిటువంటి దుర్గతి పట్టింది ? అనేది ఆలోచిస్తే —యితర రాష్ట్రాలలో కూడా యిలాగే ఉందా ? లేక మెరుగ్గా ఉందా ? మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో సహకారోద్యమం మంచి పరిస్థితులలో, అక్కడ వున్న రైతాంగానికి ప్రక్రమమైన సహకారం, సహాయం చేస్తుంటే, మన రాష్ట్రంలో యీ సహకారోద్యమానికి ఎందుకు యీగతి పట్టింది ? అందుకు ఒక కారణం కనబడుతున్నది ; దీనికి మన ప్రభుత్వం తీసుకున్న

ప్రశ్న రైతాంగానికి మేలు చేయాలని, కో–ఆపరేటివ్ ఉద్యమాన్ని పెంచడానికి, ప్రమోట్ చేయడానికి కాదు. వారి స్వంత మనుషులను అందులోకి తీసుకు పోయి, యీ ఉద్యమాన్ని సెల్ఫ్ ఇంటరెస్టు కొరకు, స్వలాభానికి, స్వంతానికి ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం వారికి కావలసిన వారికి అండదండలు యిచ్చి, యిందులోకి పంపించడంవల్ల యీ గతి పట్టినదని మనకు అర్థమవుతున్నది. యీనాడు మహారాష్ట్రలో యీ కో–ఆపరేటివ్ మూవ్‌మెంటు సక్సెస్‌ఫుల్‌గా జరుగుతోందంటే కారణం ప్రభుత్వం దానికి చాలా దూరంగా ఉంటూ, ప్రజలకే ఆ కో–ఆపరేటివ్ ఉద్యమాన్ని వదలిపెట్టడం తప్ప మరొకటి కాదు. యీనాడు అక్కడి ప్రభుత్వాలు ఆ విధంగా చేయడంవల్లనే గుజరాత్, మహారాష్ట్రలలో సుప్రసిద్ధమైన కో–ఆపరేటివ్ మూవ్‌మెంట్ ఉన్నది. అందువల్ల మనం నేర్చుకోవలసిన మొట్టమొదటి గుణపాఠం ఏమంటే—ప్రభుత్వానికి సంబంధించిన కాన్సిక్వేటర్సును కొంత దూరంగా ఉంచడమే. అప్పుడే కో–ఆపరేటివ్ మూవ్‌మెంటు సక్రమంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఆ తరువాత, మంత్రిగారు వారి ఉపన్యాసంలో కొన్ని స్టాటిస్టిక్స్ ఇచ్చారు. వాటిని చూస్తే వారికి అనుకూలమైన స్టాటిస్టిక్స్, యిదివరకు మంత్రులు యిచ్చిన స్టేటుమెంట్సు, వారి ప్రచారానికి ఎంతవరకు ఉపయోగపడతాయో అంతవరకే ఇచ్చారు కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, యీ ఉద్యమంలో వున్న లోటుపాట్లను గురించి గానీ, అన్యాలను గురించి గానీ బయటపెట్టడానికి వారు తయారుగాలేరనే విషయం అర్థమవుతోంది. ఇందులో వారికి ఉపయోగపడే స్టాటిస్టిక్స్, కో–ఆపరేటివ్ మూవ్‌మెంటును యింకా దోచుకోడానికి ఉపయోగపడే స్టాటిస్టిక్స్ యిచ్చారు కానీ వాస్తవంగా వున్న విషయాలను బయటపెట్టడానికి ఎందుకు జంకుతున్నారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. నేను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డెప్యూటీ గవర్నరు గారి డిస్కషన్‌లో వచ్చిన విషయాలను పొందుపరచి తమ ముందు యీ స్టాటిస్టిక్సు పెడుతున్నాను. The Co-operative Agricultural Credit Sector is in doldrums. 13 out of 25 District Co-operative Central Banks are considered as 'operationally weak. Out of 14,916 agricultural credit societies, only 528 are viable. డిప్యూటీ గవర్నరుతో వచ్చిన చర్చల సందర్భంలో వచ్చిన ఫిగరు యీది. మంత్రిగారిచ్చిన స్టేటుమెంటులో 15,040 అని ఉన్నది. ఆగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ సొసైటీస్ అని ఇచ్చారు. అందులో 528 సొసైటీలు వయబుల్. అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీస్ ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీస్, గ్రాస్ రూట్స్—గ్రామాలలోవున్న అగ్రికల్చరల్ సొసైటీలు—యీవాళ్ళు చిన్నకారు రైతులకు ఏదో సహాయం చేస్తామని వారి ఉపన్యాసమంతా తెలియజేశారు. శిఖర సెక్షన్సు, ప్రైమరీ క్రెడిట్ సొసైటీలు అని పేజీకి నాలుగైదుమాట్లు ఆమాటల ప్రస్థావన చేశారు. ఆ సొసైటీ

లలో యీనాడు ఎన్ని కో-ఆపరేటివ్ సెంట్రలు బాంకు నుంచి అప్పులు తీసుకో గలిగిన స్థోమత కలిగి ఉన్నాయి—ఎన్ని ఆపరేషనల్ ప్లాగ్—అని తెలియ జేశారంలే 15,040 అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీలు. అందులో 628 మాత్రమే వయబుల్. దీనినిబట్టి సన్నకారు రైతులకు, గ్రామీణ ప్రాంతములోని వారికి ప్రభుత్వం యీ కో-ఆపరేటివు సంస్థల ద్వారా ఎంత సహాయం అందచేస్తున్నదో అర్థమవుతోంది. Co-operative credit has practically stagnated. Bad debts have mounted upto the extent of Rs. 2.3 lakhs. To save the movement, no amount of palliatives will do; the surgeons knife is called for. బాడీ డెట్సు 2 23 క్రోర్సు ఉండగా, మంత్రిగారు 2.67 క్రోర్సుకు డిమాండులో అడుగుతున్నారు. దానిని అసెంబ్లీని గ్రాంటు చేయమని కోరు తున్నారు. బాడ్ డెట్స్ తీసేసి ఉపయోగిస్తే 20-30 లక్షలంలే ఎక్కువ మిగలదు. As on 30-4-1972, a sum of Rs. 25 crores were overdue from the 25 District Co-operative Central Banks in the State out of 40 crores. The farmers in the State need 200 crores annually for seasonal agricultural operations of which the co-operatives have barely met to the extet of 25 crores. In Tamil Nadu a sum of Rs. 79 crores, was drawn. A relatively small State, Tamil Nadu was able to draw Rs. 79 crores and it is our misfortune, misfortune of our farmers that we were able to draw only Rs. 25 crores. Why is it so? Why is it our Co-operative Depaitment is not able to draw more money-I want the hon. Minister to answer when he replies.

In our State the people's deposits are Rs. 9·86 crores as on 31-3-1972, whereas in Assam, a comparitively smaller State, the deposits have gone up to Rs. 12.24 crores. Much more backward and smaller, Assam State has been able to collect Rs. 12.24 crores from the people. It is a matter of shame that the co-operative movement in our Sirte was able to collect only Rs. 9.86 crores by way of deposits from the people.

It is our misfortune that the State Co-operative Bank has not been utilising to the full extent the generous credit limits sanctioned by the Reserve Bank of India. Only Rs. 3 crores have so far been utilised, thus driving the honest small farmer into the clutches of money-lenders. I ask, 'Why?'. Why is it that the co-operative Bank in our State was able to utilise only Rs. 3 crores? ఇది సర్కేవల్ల తెలిసింది. ఈ నాడు గ్రామీణ పాంతాలలో వ్యవసాయాన్ని సరైన పద్ధతిలో పెట్టబడులు కుంలే, వ్యవసాయం అభివృద్ధి కావాలనుకుంలే, హయ్యర్ ప్రొడక్షను కావా లంలే 200 కోట్ల రూపాయలు కావాలి. The marginal farmer of whom the Government has been so much talking is driven into the clutches of money lenders. This is a matter of shame, and we have not been told why the situation was like that. What happened to our credit facilities and credit worthiness? Is the Co-operative movement so weak and the State co-operative Bank so bankrupt? Could it not get more from the Reserve Bank of India? I will let you know why-why we have not been able to utilise the credit limits sanctioned by the Reserve Bank to the fullest extent. మన రాష్ట్రం చాలా పెద్దది. కొలుగవ రాష్ట్రం అన్నాము. 2½ కోట్ల రూపాయలు.....It is a matter of

shame that the co-operative movement in the State could meet the requirement to the extent of only Rs. 25 crores out of the annual requirement of Rs. 200 crores.

Now, I will confine myself only to one District to show how woefully neglected this movement was and how the movement has been thrown into the hands of self centered persons who are exploiting. I refer to the Guntur Co-operative Central Bank. The drafts issued by the Guntur Co-operative Central Bank on other Banks were dishonoured. If the Co-operative Central Bank, Guntur, should issue drafts, it has to issue them only on another Bank either in the Guntur District or elsewhere, and if tae drafts issued by the Central Bank are being dishonoured, it only shows that the Guntur Co-operative Central Bank has no creditworthiness. Further depositors were denied payment of their monies. Under Sections 18 and 24 of the Banking Regulation Act statutory minimum cash reserve and liquid assets have to be maintained to meet the due payments of depositors. In this, the Bank failed miserably even after manipulating its accounts. I with to draw your attention to this particular point with reference to this Bank-manipulating of accounts. When the liquid assets were only actually 60 thousand, it was manipulated to 6 lakhs by adding a zero to it. It is clear fraud. It is a mischief done by those people who are now in power in the Guntur Co-operative Central Bank and the figure 60 thousand has been manipulated to 6 lakhs. I want the Minister to tell the House who are the people who are responsible for such manipulation of accounts and who are thus playing fraud on the people's money. Then, liquid assets were diverted towards payment of overdues to the State Co-operative Bank. This is a big question to be answered.

Under the rules a director of the State Co-operative Bank ceases to be as such if the District Co-operative Bank of which he is a representative defaults to the State Co-operative Bank. The Guntur District Co-operative Central Bank of which Sri Kasu Vengala Reddy is the representative was in danger of defaulting. The previous Chief Minister's corrupt regime hoavers us and the present Government is also working under the traditions of its predecessor Government. Traditions are not being changed. So, if this was allowed to happen namely, the Guntur District Co-operative Central Bank of which Sri Kasu Vengala Reddy is the representative defaulting in payment to the State Co-operative Bank—then he loses his position as President of the State Bank This Bank had therefore to choose either (1) to pay its depositors and have its drafts honoured, or (2) to clear the overdues to the State Bank just to keep its representative Sri Vengal Reddy as the President of the State Bank. It chose the later, and thus violated the Banking Regulation Act.

The Central Co-operative Land Mortgage Bank debentures to the extent of nearly Rs. 70 crores are guaranteed by the Government. It cannot invest even a rupee of its funds without the permission of the trustee, the Registrar of co-operative Societies. But it chose to invest a sum of Rs. 15 lakhs as a call deposit in the Guntur District Bank without permission. I ask the Minister to tell me how the Registrar was a party to such a thing and how he allowed this viola-

tion of the rules and the provisions of the Act. It is clear that loot was deliberately indulged by these people—people in high office—the Registrar, the Secretary and everybody colluded and that is how this loot was going on

The State Co operative Bank on its part generously made a loan, donation, of Rs. 10 lakhs which was meant to cover the liquid assets without which the District Bank had to close its shop and which in its turn would have cut short the life of the President, State Co operative Bank, Sri Vengal Reddy. I again draw your attention to the fact that the Vice President of the State Co operative Bank when Mr. Kasu Vengal Reddy was the president He is Chandrasekhara Reddy. So the whole thing is something like a legacy being handed down from father to son.

So, so long as these two persons enjoy the friendship of each other, they work handing love in playing fraud on the people. All this was done deliberately for a different purpose to perpetuate an individual as President of the State Co operative Bank all his life, and this how the co-operative movement has been functioning in our State.

Therefore in order to keep himself in power, he has committed all sorts of acts which violated the rules, which violated the regulations, and which violated the morals. Had all this been done in the interests of the Bank and the thousands of agriculturists in Guntur, one could view this leniently. But it was all done deliberately for a different purpose to perpetuate an individual as President of the State Co-operative Bank all his life.

I shall now read out a letter from the Reserve Bank of India, Agricultural Credit Department, Ref: No 2139 '72/71 72 dated 29-12-71, marked secret to the President State Co-operative Bank This is a very interesting letter. If this letter is read and if the members under the import of it they will understand also to which extent the concerned persons have gone:

"The affairs of Guntur District Co-operative Bank have been under our observation for some time. And we have viewed with grave concern the consistent failure of the Bank to maintain statutory cash reserves and liquid assets as required under Sections 18 and 24 of the Banking Regulation Act. We have also noted with equal concern that some drafts issued on other Banks were dishonoured and that some depositors have been persuaded to wait for the refund of their deposits. The position of over dues has been steadily deteriorating so that at the end of October '71 the overdues amounted to Rs. 513 lakhs with the societies. This has naturally made it impossible for the Bank to honour its commitments to the State Co-operative Bank. With a view to keeping the defaults to the apex Bank to the minimum, the Central Bank has ignored its liquid assets and cash reserves."

Sir, this para of the letter is much more important:

"Please acknowledge receipt of the letter and inform us the action taken by the State Co-operative Bank in the

matter. Copies of the letter are being sent to the Secretary to Government, Co-op. Department. the Registrar of Co-operative Societies and the Chairman of the Guntur District Central Co-operative Bank for their information and necessary action. We are also advising our Deputy Chief Officer to make a detailed study of the bank's working with a view to suggesting a concrete programme of action to put the Central Bank's functioning on a normal footing and will revert to the subject on his report."

కనుక నేను అడిగేది ఏమిటంటే గుంటూరు బ్యాంకులో జరుగుతున్నటు వంటి ఘోరమైన పరిస్థితులు కో-ఆ. రేటివ్ రిజిస్ట్రారుకు తెలిపారు. శక్రటరీ, కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుకు తెలిపారు, గవర్నమెంటుకు తెలిపారు. ఈ రోజు ముఖ్యమ్మంత్రిగారికి, కో-ఆపరేటివ్ మంత్రిగారికి ఈ లూటీ అంతా తెలిసే జరుగుతున్నదా ? ఏమి చర్యలను తీసుకున్నారు ? తీసుకో కూడదు అనుకున్నారా కోల్యూడ్ అయి ఈ రోజు లూటీ జరుపుతున్నరా ? తరువాత, కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అనేది ఒక పెద్ద సంస్థ. దీనికి కొన్ని సంవత్సరాలుగా కొన్ని సాంప్రదాయాలు కలిగించుకున్నారు.

This Sector is one on the brink of bankruptcy under one item alone. Amounts due to Government on account of supply of fertilizers; the position is as follows: As on 30-9-70 a sum of Rs. 11 crores 41 lakhs was overdue to Government of which a sum of Rs. 6 crores 24 lakhs has been misused by the Federation. In my own district Cuddapah, I suspect crores of rupees have been misappropriated and I demand a thorough enquiry into the matter.

It is of interest to know that there are more criminals in the Co-operative Movement than outside. If an honest and strict enquiry is conducted into the whole activities of the Department, I would be surprised if the number of cases that have to be booked would go beyonds thousands. As it stands to day, there are 821 criminals pending before the Judicial Magistrate. All these pertain to misappropriation, out of which my own District Cuddapah accounts for 166 cases under various stages of investigation and enquiry.

అధ్యక్షా, మరొక ముఖ్యమైన విషయం కూడా చెబుతున్నాను. గుంటూరు జిల్లాలో ఈ రోజు వసూలు కాకుండా నిలిచిపోయింది ఫెడరేషనువారి డబ్బు గుంటూరు డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీలో 30-9-70 నాటికి రు. 151.58 లక్షలు, ఈ రోజు బ్యాలెన్సు రు. 81 98 లక్షలు, ఆగ్రర్ ఆఫ్ ప్రయారిటీలో సంగారెడ్డి రు. 53.84 లక్షలు. మహబూబ్‌నగర్ 52 94 లక్షలు, ఈ విధముగా ఒక్కొక్కరి చరిత్ర చెప్పుకుంటే ఘనత వొందిన చరిత్ర ఉంది. గాని ఏ జిల్లా కూడా ఒకరి కంటె మరొకరు తగ్గినటువంటిది ఏమీ లేదు. మిస్-అప్రొప్రి యేషను చేసి లక్షణంగా తినేస్తున్నారు. వీరి అధ్వర్యంలో జరుగుతున్నది.

When this is the fate of two important sectors (Agricultural Credit and Marketing) one need not be surprised that the Co-operative Movement had not made any headway. And who are running the movement today.

1. Sri Kasu Vengala Reddy, President, State Co-operative Central Bank;
2. Sri T. Chandrasekhara Reddy, President, Central Land Mortgage Bank;
3. Sri V. Raghunatha Reddy, President, Federation of Consumers' Co-operatives;
4. Sri M. Ramgopal Reddy, President, Co-operative Sugar Factories;
5. Sri M. Bhoj Reddy, President, State Co-operative Union;
6. Sri Jagapathi Rao, President, State Co-operative Marketing Federation.

I am now asking the Government, the Chief Minister and the Minister concerned whether they are prepared to face an enquiry by the people, whether they are prepared to appoint a Committee of this House to probe into the whole matter or whether they would follow the previous practice of wallowing in corruption, wallowing in nepotism, wallowing in all that is bad in the Co-operative Movement.

(శ్రీ వై. సత్యనారాయణ :-అధ్యక్షా, సహకార డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. సహకార సంఘాలను బలహీనవర్గాల కోసం ఏర్పాటు చేసినారు. అందులో మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలున్నాయి. అట్టి సహకార సంఘాలను కోఆపరేటివ్ డిపార్టుమెంటువారు నిర్వర్తించక మత్స్యశాఖకు అప్పగించడం జరిగింది. ఆ డిపార్టుమెంటులో ఈ సహకార సంఘాలకు ఏమీ సహకారం లభించడంలేదు. ఆ సొసైటీలు మాత్రం 800-400 ప్రాథమిక సహకార సంఘాలు మత్స్యపారిశ్రామికులు ఏర్పాటు చేసుకున్నారు. అటువంటివారికి యిటు ప్రభుత్వం తరఫునగాని అటు సహకార సంస్థ తరఫునగాని జ్యాంకుల తరఫునగాని ఎటువంటి లోన్సు లభించడంలేదు. వారి షేర్సు అక్కడ పెట్టుకుని బిజినెస్ చేయడం జరుగుతున్నది. అటువంటి వారికి కో-ఆపరేటివ్ డిపార్టుమెంటుద్వారా లోన్సు యిప్పించాలని మీ ద్వారా సహకారశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. మత్స్య సహకార సంఘాలను తెలకొల్పుకొనడానికి మత్స్యశాఖలో ప్రెయిసింగు లేనివారున్నారు. అక్కడ కో-ఆపరేటివ్ జూనియర్ యినస్పెక్టర్సును పోస్టు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటె మత్స్య సహకార సంఘాలలో ఉన్నవారికి కో-ఆపరేషన్ రూల్సు రెగ్యులేషన్సు విషయం అనుభవంలేదు. మత్స్య పారిశ్రామికులకు విద్య ఏమీరాదు. కాబట్టి ఆ సొసైటీలు డిఫంక్టు అవుతున్నాయి. వారు లెక్కలు చూసుకొనడానికిగాని సొసైటీలను నిర్మించుకొనడానికిగాని వారికి సలహాలు యివ్వడానికి మత్స్యశాఖలో లేరు కాబట్టి తప్పకుండా డిస్ట్రిక్టు లెవెలు జూనియరు ఇనస్పెక్టరు కో-ఆపరేషన్‌లలో ప్రెయిసింగు పొందినవారిని ఏర్పాటు చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో మూడు పెద్ద మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు, తెలంగాణా మత్స్యపారిశ్రామికసంఘం, 2. ఆంధ్ర మత్స్య

పారిశ్రామిక సెంట్రల్ కో-ఆపరేటివ్ సొసైటీ, శ్రీ. అమలాపురం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం. దానిలో గవర్నమెంటు ఉద్యోగులు ఆ సొసైటీలకు అధ్యక్షులుగా ఆ సొసైటీకి డిప్యూటీ డైరెక్టర్లు, అసిస్టెంటు డైరెక్టరు, మానేజింగు డైరెక్టరు, ఉండికూడా గవర్నమెంటు పదయినా కొద్దో గొప్పో యిచ్చినటువంటి లోన్సును దుర్వినియోగపరిస్తే అటువంటి సొసైటీలనుకూడా సూపర్ సీడ్ చేయించి పర్సనల్ యిన్‌చార్జి వేయడం జరుగుతున్నది. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటులో అనుభవం వున్నవారు లేరు కాబట్టి యిటువంటి లోటుపాట్లు జరుగుతున్నాయని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మత్స్య పారిశ్రామిక సంఘాలు నెలకొల్పేటప్పుడు పరియా ఆఫ్ ఆపరేషనుకింది చెరువులు, కుంటలు, రివర్సు ఉంటాయి కాబట్టి కో-ఆపరేటివు సొసైటీలకు యివ్వాలని జి. ఓ. ఉన్నది. ఆ జి. ఓ. మాత్రం గ్రామ సర్పంచిలు, గ్రామాధికారులు అమలు చేయడంలేదు. సొసైటీలకువున్న చెరువులు, కుంటలు ఆక్షను, చేయడం జరుగుతోంది. కో-ఆపరేటివు సొసైటీలకు మూడు సంవత్సరాలకూ ఐదు సంవత్సరాలకూ లీజుకు యివ్వాలని ఖచ్చితంగా బైలాస్‌లోకూడా రిజిష్టరు చేయబడివుంది. గ్రామాలలో పీటిని మత్స్యపారిశ్రామిక సంఘాలకు యివ్వాలనేది చెబుతూ, అవసరమైతే గ్రామపంచాయితీల చట్టాన్ని మార్చాలని మనవి చేస్తున్నాను. ఆంధ్రలోకానీ, తెలంగాణాలోగానీ ఒకేఒక రిజర్వాయరుకు— మాక్కెటింగు కో-ఆపరేటివు సొసైటీ ఉన్నది. 52 రిజర్వాయర్సు ఉన్నాయి. వారికి ఆర్థిక పరిస్థితిలేక, లోన్సు లభించక సొసైటీలను పర్సాటు చేసుకోవడం లేదు ప్రభుత్వం వారికి బాంకులద్వారాగానీ, డిపార్టుమెంటుద్వారా కానీ సదుపాయాలు కల్పించినట్లయితే మాక్కెటింగు సహకార సంఘాలు నెలకొల్పుకోడానికి వారు సిద్ధంగా ఉన్నారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం నాయుడు :—అధ్యక్షా, సహకార ఉద్యమం మొదట రైతులకు పరపతి సౌకర్యాలు కలిగించే సాధనంగా భావించబడిందని వారిచ్చిన డిమాండులో మొదటి పదంగా వారు ఉన్నారు. మొట్టమొదట సహకార ఉద్యమం యొక్క ఉద్దేశ్యం అదిగానే ఉండవచ్చు కానీ కాలక్రమేణా అది చాలా లోపభూయిష్టంగా తయారైంది. చిన్న సహకార సంస్థలు కూడా పామకంగానే వ్యవహరిస్తున్నాయి. కాని వారికి వాటిలో అప్పులు యిచ్చే అవకాశం లేకుండా ఉన్నది. అప్పులివ్వకుండా ఉంటున్నారు కదా, పోనీ వాటి లేకుండా ఉండవచ్చువనుకుంటే యిప్పుడు వాటి లేని వారి దగ్గర కూడా అప్పులు వసూలుచేసుకోడానికి ఒక పథకం తయారుచేస్తున్నారు. జిల్లాబ్యాంకులు కొందరి గుత్తాధిపత్యంలోనే ఉండిపోయాయి. నెల్లూరు జిల్లా బ్యాంకు పరిస్థితి ఇప్పుడు అంతే. వారి ఆధిపత్యం క్రిందనే క్రింది సొసైటీలు కూడా పని చేయవలసిన అవసరం ఉంటుంది. క్రింది సొసైటీలలో అప్పులు సక్రమంగా వసూలు కావడం లేదు. ఆ జిల్లా బ్యాంకు పాలకవర్గం పాజిటివ్ దృష్టి తప్ప మరొకటికాదు దానికి కారణం. వారికి కాని వారికి అప్పులు యివ్వరు, కానీ అప్పులు యివ్వకుండా కూడా వసూలు చేయడానికి ఒక పథకం తయారు చేసి ఉన్నారు. దానిప్రకారం

యీనాడు రాయూరు నియోజకవర్గంలో నూతకివారి కండ్రిక అని ఒక గ్రామము లో ఎవరెవరు ఆ సొసైటీలో వున్నారో కూడా ఆ మెంబర్స్‌కే తెలియదు. కానీ యీనాడు ఆ మెంబర్స్ అందరి దగ్గర కూడా అప్పులు వసూలుచేయడానికి బ్యాంకు వారు తయారైనారు. బ్యాంకు అధికారులు వారి మీదకు పోతున్నారు మేము అప్పులు తీసుకోలేదు, మేము మెంబర్షి అయినది కూడా మాకు తెలియదు అంటున్నారు వీరు. వారికేమి తెలియదు. కానీ అక్కడ ఆ సొసైటీ పాలకులు గావించిన దుర్మార్గంతో అన్యాయం జరుగుతోంది. పాలక వర్గం దీనిని దృష్టిలో పెట్టుకొని న్యాయం చేసేటట్లు కనిపించడం లేదు. అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా వారు కూడా సరైన సమాధానం చెప్పే పరిస్థితి లేదు. అప్పులు తీసుకొని చెల్లించకుండా తినేసినవారు—బినామీ లోన్స్ ఉంటాయి. సొసైటీలో డబ్బు తీసుకొని మెంబర్స్ ఉంటారు. బినామీ లోన్స్ వున్నాయని పాలకవర్గానికి తెలిపినా కూడా పెద్దగా పట్టించుకోరు. కానీ వారి మీదకు వచ్చినపుడు ఆనాడు చర్య తీసుకోడానికి తయారవుతారు. చర్య తీసుకోవడంలో కూడా చాలావారిని కాపాడుకోడానికి గాను లిక్విడేషన్ కోసమే ముందు ప్రపోజల్స్ పంపిస్తారు. లిక్విడేట్ అయిన సొసైటీల మీద కంట్రిబ్యూషన్స్‌కు ఆర్డర్సు పంపించడం—వారికి కాని వారి మీదకు పంపించటం జరుగుతోంది. అన్‌లిమిటెడ్ లయబిలిటీ ఉన్నది కాబట్టి — ఒకరినుంచే కంప్లీటుగా పట్టుకోవచ్చునని చెట్టములోనే యీ లోపం ఉన్నది. అందువల్ల అప్పులు తీసుకోకపోయినా కూడా, వారికి తెలియకపోయినా కూడా అప్పు వున్నట్లు అక్కడ ప్రూపువేసి ఆ అధికారులు జిల్లా కేంద్ర బ్యాంకుయొక్క అదుపాజ్ఞలలో ఉంటారు కాబట్టి వారికి పంపించి, కాని వారి మీద దాడి చేయడం జరుగుతూ ఉంటుంది. దీనిని మంత్రిగారు గమనించాలి. నెల్లూరు జిల్లాబ్యాంకును పాలకవర్గం వారు తమ ప్రాంతానికి ఉపయోగించుకొంటున్నారు. డిసెంబరు నుంచి మొన్న మార్చి వరకూ పెరిగిన పెరిఫోన్ బిల్స్ వగైరాలు చూచినట్లయితే ఆ బ్యాంకును కేవలం ఒక వర్గం వారు తమ సొంత గుత్తాధిపత్యాన్ని సీలుపుకోడానికి వాడుకొంటున్నారనేది అందరికీ కూడా విదితమవుతుంది. దానిని కూడా గౌరవనీయ మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఆ బ్యాంకు కానీ, ఆ జిల్లాలో యితర బ్యాంకులు గానీ, లాండు మార్టిగేజ్ బ్యాంకు కానీ సహకార సంస్థలు కానీ—వాటిలో జరుగుతున్న అన్యాయాలూ, అవకతవకలు కూడా ప్రభుత్వ దృష్టికి తేవడానికి ఒక విధంగా మేము తయారవుతున్నాము. దాని మీద ఒక కమిటీని గానీ, ఒక న్యాయాధికారిని కాని వేసి విచారణ జరిపించినట్లయితే ఆ జిల్లాలో వున్న లోపభూయిష్టమైన యీ సహకార వ్యవస్థ ఎట్లా పని చేస్తున్నదో కూడా అర్థం కాగలదు. ఈ పని చేయాలని నేను కో-ఆపరేటివ్ శాఖామంత్రి గారిని కోరుతున్నాను. చిన్నకారు వారికి యీ సహకార సంస్థలు చాలా చక్కగా అప్పులు అందిస్తున్నాయి అంటున్నారు. కానీ అందడం లేదు. కొంత వరకూ ఒకవర్గం వారికి మాత్రమే అప్పులు దొరుకుతున్నాయి. కో-ఆపరేటివ్ మంత్రిగారు ఒక చక్కని పద్ధతి పెట్టారు. ఎవరికి ఎప్పుడు అప్పు వచ్చినా వారి అడ్రసుకు పోస్టు ద్వారా పంపిస్తామనే పద్ధతి పెట్టారు. కానీ దానివల్ల కూడా

లాభంలేదని మనవి చేస్తున్నాను. అవతలి వారికి యిందులో ప్రవేశానికి అవకాశం లేకప్పుడు వారికి అప్పులు దొరికే అవకాశం ఎక్కడ వుందని నేను ప్రశ్నిస్తున్నాను. అవతలి వర్గానికి కూడా అప్పులు దక్కుతుండేయాలంటే వయబుల్ యూనిట్సుగా చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వం దృష్టిలో వున్నట్లుగా సర్వే చేయడం జరిగింది. వయబుల్ యూనిట్సు ఏర్పాటుచేసి, ఒక అధికారినిపెట్టి వచ్చిన దరఖాస్తులు చూచి అప్పులు యివ్వాలి అని నిర్ణయం కూడా చేసుకుంటే అప్పుడే సక్రమంగా యీ సహకార సంఘాలు పని చేయడానికి అవకాశం ఉంటుంది కానీ నానఫిషియల్స్ పెత్తనం చెలాయిస్తూ వారి యిష్టం వచ్చిన వారికే అప్పులు యివ్వడం అనే పరిస్థితి కొనసాగితే దానివల్ల ప్రయోజనం ఉండదు. దీనిని గురించి దీర్ఘంగా ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ డి. మల్లికార్జునరావు:— అధ్యక్షా, ఈ నాటి సహకార శాఖ డిమాండుపై మంత్రిగారు నోటులో కొన్ని మహదాశయాల్ని వెల్లడించారు. సహకార సంస్థలు సాంఘిక ఆర్థిక ప్రగతికి దోహదము చేసే సాధనాలనీ, సహకార వ్యవస్థలో పాతుకుపోయియున్న లోపాలను సమూలముగా నిర్మూలించి, చైతన్యాన్ని సంతరింపచేసి, పురోగమింపచేయడం మన ప్రథమ కర్తవ్యమనీ, అస్తి గుత్తాధిపత్యాన్ని నిర్మూలించి, ఆర్థిక తారతమ్యాలు లేని నవ సమాజాభివృద్ధికి సహకార రంగమే సాధనమనీ, యీ నాటి సాంఘిక పరివర్తనకు సహకారోద్యమం తప్ప ప్రత్యామ్నాయ సాధనం మరేదీ లేదని, ఇంకా చాలా చాలా చెప్పారు. కాని సహకార రంగాన్నీ, అందులో ఉన్న మనుష్యుల్నీ ఏ విధంగా మరమ్మత్తు చెయ్యదలచుకున్నారో మంత్రిగారి నోటులో చెప్పలేదు.

కొంతమంది వ్యక్తులు కలిసి సామూహికంగా కొన్ని ప్రయోజనాలు సాధించడానికి యీ సహకార సంస్థలు ఏర్పడ్డాయి. ఆశయం మాత్రం ఎంతో ఉన్నతమైనదే. కాని యీ నాటి సహకార సంస్థలు పనిచెయ్యడం చూస్తుంటే ఇవి కో ఆపరేటివ్స్ కావనీ ప్రజల సొమ్ము మింగివేయడానికి కొందరు స్వార్థపరుల కో...ఆపరేషన్....అంటే కలిసి మింగివేసే కార్యక్రమం అనీ అనేక నిందలకు గురి అవుతున్నాయి. దీనికి బాధ్యులెవరు? అని ప్రశ్నిస్తే ఒక వైపు అధికారులు. మరొకవైపు అనధికారులు అనే సమాధానము వస్తుంది. పీరిద్దరూ అంతా సవ్యంగా జరిగిపోతుంటే బాగానే ఉంటారు. ఒకరికొకరు కో ఆపరేట్ చేసుకుంటూ కో ఆపరేటివ్ కేసెస్ మీద వాళ్ళ సంఘ విద్రోహ కార్యక్రమాలు సాగిస్తుంటారు. కాని ఎదైనా గొడవ వచ్చి పడిందంటే ఒకరుమీద ఒకరు తమ తప్పుల్ని తోసుకుంటూ సహకార సంస్థలకే మాయని కళంకాన్ని తీసుకు వస్తుంటారు. ఇందువల్లనే ప్రజలకు సహకార సంస్థలంటే నమ్మకం పోతూంది. చాలావరకు పోయింది కూడా. ఇలాంటి దిగజారిపోయిన పరిస్థితిని, యిలాంటి క్రమబద్ధమైన లూటీని, యిలాంటి అధికార అనధికారుల కో ఆపరేషన్‌ను ఏ విధంగా ఆపరేట్ చేసి సహకార రంగము వట్ల ప్రజల్లో గౌరవం, విశ్వాసం కలిగేటట్లు చెయ్యదలచుకున్నారో మంత్రిగారు వివరించలేదు. బలుపూ లోతుగా పాతుకుపోయిన వ్యాధిని పెకిలించడం అంత సులభము కాదేమో. ఇంతకూ

నేను మనవి చేసేదేమంటే ప్రభుత్వం అన్ని సహకార సంస్థలకూ ధన రూపేణా, యితరత్రా అనేక విధాలుగా సహాయపడుతుంది. అందుకు నిజంగా ప్రభుత్వాన్ని అభినందించవలసినదే. కాని తాము చేసిన సహాయం ఎంతవరకూ సద్వినియోగం అవుతుంది అనే విషయం, ప్రభుత్వం పట్టించుకున్నట్లు కనిపించదు. ఈ సంస్థలమీద నిరీక్షణ అజమాయిషీ ప్రభుత్వము చెయ్యటం లేదు. చాలా సంస్థల్లో అజమాయిషీ అధికారులు ఆ సంస్థలకు సంబంధించిన వారితో కలిసిపోయి వాళ్లు ఆపరేట్ చేస్తుంటే వీళ్ళు కో ఆపరేట్ చేస్తున్నారు. అందుచేత, కంచే చేను మేస్తున్న పరిస్థితుల్లో ప్రభుత్వము నిస్సహాయ స్థితిలో ఉంది. చివరకు ఏదైనా సహకార సంస్థ దివాలాతీసే స్థితికి వచ్చినపుడు ప్రభుత్వం ఎంక్వయిరీ చెయ్యడం, అప్పటికి అందులో ఉన్న డబ్బు కాస్తా హారతి కర్పూరంలా వెలిగిపోవడం, అందుకు సంబంధించిన వారు ప్రభుత్వాన్ని శరణుజొచ్చినపుడు ప్రభుత్వం నుంచి సాంత్వనం ప్రకారం ఏ జీవికీ హింస చెయ్యకూడదు గనుక వారిని కనికరించి వదిలెయ్యడం జరుగుతూంది.

అందుచేత మనవి చేసేదేమంటే ప్రభుత్వం యీ సహకార సంస్థలు యిన్ని లక్షలిచ్చాము. ఆ సహకార బ్యాంకులు ఇన్ని లక్షలిచ్చాము అని చెబితే సరిపోదు. ఇచ్చిన ధనాన్ని సక్రమంగా ఉపయోగిస్తూ ఆ సంస్థలు సరిగ్గా పని చేస్తున్నాయా లేదా అని ప్రభుత్వం సాధ్యమైనన్నిసార్లు వాటిని పరీక్షించడము ఎంతో అవసరం. అందుకు నీతి, నిజాయితీ గల అధికారుల్ని ప్రభుత్వం నియోగించాలి. ఒక అధికారి పనిని అతని పై అధికారి పరిశీలించాలి. తప్పు చేసిన అధికారులనుగాని, అనధికారులనుగాని, ఎంతో కాలవ్యవధి కాకుండా సక్రమముగా శిక్షించేటందుకు అనువుగా కో ఆపరేటివ్ సొసైటీస్ యాక్టును సవరించాలి. ఈ విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించి యిలాంటి దురాచారాలకు వీలు లేకుండా కో ఆపరేటివ్ చట్టాన్ని మార్పు చెయ్యాలి. అప్పుడే ప్రజల్లో సహకార సంస్థలపై విశ్వాసాన్ని పునరుద్ధరించగలమని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) :— అధ్యక్షా, సహకార సంస్థలలో వున్న కొన్ని పరిస్థితులను తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తాను. శ్రీకాకుళం జిల్లాలో సన్నకారు రైతుల అభివృద్ధి పథకాన్ని అమలు చేయడం జరిగింది. మొత్తము 11 తాలూకాలకు 5 తాలూకాల్లో అమలుచేసి వీటిలో కొంత చేస్తున్నామని పేరుతో కోంత చేశారు కాని మిగతావారి విషయములో సమంజసముగా లేదు. ఏజన్సీ ప్రాంతాల్లో ఇస్తున్న ఋణాలు, ధన రూపములోగాని, వస్తురూపాలు, పశువులుగాని యిస్తున్నవి వారికి సక్రమముగా రైతాంగానికి చేరుతున్నవా లేదా అనేది వారి శాఖలో వున్న అధికారులు పరీక్ష చేశారా అని అడుగుతున్నాను. మెన్యూర్‌ని 40 రూపాయలు వుండే బస్తా సబ్సిడీ యిచ్చి 20 రూపాయలకు సైబల్స్‌కి. సప్లయి చేస్తున్నారు. వాటిని ఆ డిపార్టుమెంటులో వున్న అధికారులు 25 రు.

తీసుకొని వారికి డబ్బు యిచ్చి బయట మార్కెట్‌లో 50 రూ.లకు అమ్ముకొన్న పరిస్థితులలో కంప్లేయింట్సు యిస్తే ఒక్కొదాని విషయములోను చర్య తీసుకొన్న పరిస్థితి లేదు. క్రెడిట్ సొసైటీలు. సంవత్సరాల తరబడి గ్రామాలలో వున్న ప్రజలకు ఒక్క రూపాయి అయినా అప్పు తీసుకువచ్చి యిచ్చిన పాపాన పోలేదు. ఇవి పొలిటికల్ సొసైటీలుగా తయారైనవి. స్టేటు లెవెల్‌లో వుండే సొసైటీలకు డైరెక్టర్సుగా రావడానికి ఉపయోగపడే సొసైటీలుగా వున్నవి తప్ప మరేమీ కాదు. స్పిన్నింగ్ సొసైటీలుగా వుంటున్నవి. 2 సం.లు పని చేయని సొసైటీలను సూపర్‌వైజ్ చేసి తగు చర్య తీసుకొనకుండా వుంటున్నారు అంటే కళ్లు మూసుకొని నిద్రపోతున్నట్లు అర్థమవుతుంది. ప్రజలకు ఏ విధమైన సహకారము చేస్తున్నామని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యము, సోషలిజము, ప్రజా రాజ్య స్థాపన మనుకొంటున్నాము. కో ఆపరేటివ్ సెక్టారులో షుగర్ ఫ్యాక్టరీస్ వున్నవి. మేర్ హోల్డర్స్ వున్నారు. 50 లక్షల మేరు ధనము పెట్టారు. 62 లో డైలాస్‌ని సృష్టించారు. కలెక్టరు హోదాలో వున్న అధికారిని మేనేజింగ్ డైరక్టరుగా పెట్టి ప్రజలు ఎన్నుకొన్న వారికి అవకాశం లేకుండా నిరంకుశముగా చేయడము అంటే అది ఎటువంటి ప్రజాస్వామ్యమో ఆలోచించాలి. ఆ డైలాస్‌ని అమెండ్ చేయడానికి ప్రయత్నము చేసి సైతుల కోర్కెలను తీర్చేదిగా చేయాలి. లక్ష్మరపుకోటలో సొసైటి పెట్టి 5 వేలు కలెక్ట్ చేశారు. బ్యాంక్ ద్వారా లక్ష రూపాయలు యివ్వడము జరిగింది. ఈ రోజున అక్కడ సొసైటీకి బిల్డింగే లేదు. బ్యాంక్ బాలెన్స్ లేదు. 6 సం.ల నుంచి ప్రజలు పచ్చి ప్రభుత్వానికి చెబుతూ వుంటే ఈ రోజుకు విచారణ జరిపించ లేదు. టాక్సీ డ్రైవర్స్‌కి, రిక్షా పుల్లర్స్‌కి వీకర్ సెక్షన్సు క్రింద లోన్సు శాంక్షను చేస్తున్నామన్నారు. యిచ్చే లోను ఎంతవరకు రికవరీ అవుతున్నది ? రిక్షా పుల్లర్‌కి లోను శాంక్షను చేశారు. మంచిదే, రోజుకు 5 రూ.లు సంపాదన వుంటే 2 రూ.లు పైరుకే పోతే వారి పరిస్థితి ఏమి బాగుపడుతుంది ? 10 రూ.ల పైరు 30 రూ.లు పెట్టి కోనుక్కోవలసి వస్తున్నది. దానివలన ప్రభుత్వము వారు వారికి లోను యిచ్చి ఋణగ్రస్తులను చేస్తున్నట్లు అవుతున్నది. సొసైటీల ద్వారా పైరును 100 రూపాయలకే ఎందుకు అందజేయకూడదు ? ఏవో కొన్ని సొసైటీలు స్థాపించి దేశమంతా ఈ విధంగానే చేస్తున్నట్లు చెప్పుకొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 9 మాసాలుగా వర్షాలు లేవు. అక్కడి ప్రజలు అడవికి పోయి కట్టెలు తెచ్చుకొని బ్రతకవలసిన పరిస్థితులున్నవి. అక్కడి మైనారిటీ వర్గాలవారు కలెక్టరుకు అప్లికేషను పెట్టుకొంటే ఈ రోజుకు ఒక్క సొసైటీ రిజిస్టర్ కాలేదు. 10 రూపాయలైనా వారికి అప్పు యివ్వలేదు. కన్సరడ్ ఆఫీసర్లకు సరిఅయిన డైరెక్షన్సు యివ్వాలని, ప్రజల శ్రేయస్సును కోరి తగిన సహాయాన్ని చేయాలని కోరుతున్నాను.

Sri G. V. Anjaneya Sarma (Sattenapalli):-Sir, I rise to support the demand on Co-operation and I would like to make a few observations on the demand. The philosophy of Co-operation or the principles of co-operation which the Government is trying to implement, is not in question to-day in this House. Even the Members of

the Opposition feel that this is the right philosophy and these are the right principles to be adopted. But the only question is how far they are being actually implemented. Several Members of the Opposition have pointed out the lapses here and there, in one institution or another institution and especially some institutions of my own district, which they are taking very much interest in those matters and I am very glad about it. But individual lapses here and there will not show that either the system or the implementation is generally bad. I would like to make one submission in this matter, Sir. The origin of Cooperative movement in India being an attempt to meet the rural indebtedness has gone into the hands of landlords in the first instance, unlike in U. K. where the Co-operation has been used by the working class to better its lot. Co-operatives are the most powerful institutions in U. K. and that is the main component part of the Labour Party. Here the historic process was different; when it was intended to meet the rural indebtedness naturally the organisations have gone into the hands of peasantry and landlords and they had come to the view as positions of patronage and power.

I would like the Government to send a Study Team to Sweeden and Denmark, where the Co-operative system is accepted to be functioning in success. The Government should not think about the cost; they must immediately send a delegation. They must make a study as to how the institutions are working, what types of people are manning the Co-operative Societies etc. The reason for failure of cooperative movement here is politicalisation. De-politicalisation is only the remedy and towards de-politicalisation, I suggest that all the politicians i. e. Members of the Legislature, Presidents of Panchayat Samithies, Presidents of Local Boards, and other institutions should be barred from partieipating in the working of cooperatives. For that, rules can be amended. I also suggest to the Hon'ble Minister for his serious consideration the constitution of Control Commission in every district consisting of Legislators of the district to meet periodcially and make concrete suggestions to the Government for action, instead of coming in Legislature and making allegations against one or the other. If the Legislators also take the responsibility of supervising the co-operative institutions that would be better.

The Governmental control and non-official autonomy are the two conflicting things here. Some Members felt that the Government should have greater control and some others said that autonomy should be there. How both can reconcile in Co-operative System? What I would like to suggest is that non-officials must be whole time participants and others can be part time participants, if so necessary, in the cooperative system.

Non-officials only should be whole time people and they must take the responsibility both in implementing the policies and carrying on the administration. Workers participation in co-operative movement is insignificant. We cannot expect a real sense of cooperation unless there are radical reforms thought of by the Government. Beneficiaries of the co-operative movement should be

given the power to govern the co-operative institutions; otherwise it will be of no use. With these few words, I resume my seat, Sir.

(శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు–2) :— అధ్యక్షా, కోపరేటివ్ సిద్ధాంతం మీద ఎవరికీ వివాదం లేదు. కాని నడిచే పద్ధతి మాత్రం బాగాలేదని అందరూ అంగీకరిస్తున్న విషయం. 2,06,49,000 లతో గ్రాంట్ ఇన్ ఎయిడ్ అండ్ కంట్రిబ్యూషన్ 18 లక్షలు తప్ప మిగిలింది అంతా ఓవర్ హెడ్ చార్జస్.... దాన్ని బట్టి ప్రజలకు ఎంత పర్సంటు అందుతున్నదో మనకు తెలుస్తున్నది. ఇందులో నీతి వున్నదని చెపితే ప్రజలు ఒప్పుకోరు. ఈ కోపరేటివ్ సొసైటీలు అనేది ప్రభుత్వ జేబూ సంస్థలుగా వున్నాయి. వాటిని ఏ పర్పస్ కోసం పర్పాటు చేశారో, ఆ పర్పస్ కోసం పని చేసే ప్రజలకు సేవ చేసినట్లే అవుతుంది. కోపరేటివ్‌కు సంబంధించి రెండు చేతులు కలిపిన సింబల్ పెట్టుకొన్నాం. ప్రస్తుత పరిస్థితుల బట్టి చూస్తే అవినీతి, అసమర్థతల కోపరేషన్ అని అర్థం చేసుకోవచ్చును. యాక్టు లోపభూయిష్టంగా వుంది. యాక్టు ఎవరు ఇంప్లిమెంటు చేస్తున్నారో వారే దానిపై వచ్చే వివాదాలను కూడా పరిష్కరిస్తున్నారు. ఎగ్జిక్యూషన్ వారే జడ్జెస్ కూడా వారే స్థాపించిన కొద్ది రోజుల్లోనే చాలా సొసైటీలు లిక్విడేట్ అయ్యాయి. కాని డబ్బు మాత్రం గుమాస్తాల నుండి వసూలు చేస్తున్నారు. వారి మీదనే కేసెస్ పెడుతున్నారు ఇక లోన్స్ విషయం చూస్తే ఎవరు పరిపాలన చేస్తున్నారో వారే అనుభవిస్తున్నారు తప్ప వాస్తవంగా సామాన్య ప్రజలకు అందటం లేదు. గుంటూరులో ఆటో రిక్షా కోపరేటివ్ సొసైటి పెట్టాలని ప్రయత్నిస్తే బెనిఫిట్ పెంచుదామనుకొన్న వారికి లోన్సు అందటం లేదు. సోషలిజానికి నాంది కోపరేటివ్ ఫార్మింగ్. కాని ఈ బడ్జెటు ఎలాట్ మెంట్‌లో దీనికి ఎంఫసిస్ మెంట్ కన్పించలేదు. కస్వీయన్స్ రాకెట్ వుంది. ఆకుల వ్యాపారం చేసే సొసైటీలు స్వంత ట్రాన్సుపోర్టు పెట్టుకోక కిరాయికి తెస్తున్నారు. ఓపెను మార్కెటులో ఒక్క రూపాయికి వచ్చే లారీ రాజకీయ కారణాలు దృష్టిలో పెట్టుకొని తలా వారికి 5 రూపాయలిచ్చి లారీలు తెస్తున్నారు. కొన్ని ట్రేడ్స్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం, ఇటుక కార్మిక పరిశ్రమ సహకార సంఘం అని ఇలా పేర్లు తప్ప ఆ పరిశ్రమలు వున్నట్లు కన్పించదు. ఆ పేరు పెట్టుకొని వచ్చే లోన్స్ వాటిని మేనేజ్ చేసే వారు దిగమింగుతున్నారు. వీటి పైనిఘా వుంచటం అవసరమని మనని చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ ఎం. నానాదాస్ (పర్వేపల్లి) :— అధ్యక్షా, కోపరేటివ్ మూమెంటు సొసైటిజం స్థాపన చేసే దానిలో భాగంగా పర్పాట్లు చేశారు కాని మన ఆంధ్ర దేశంలో ఈ కోపరేటివ్ మూవ్‌మెంటు భూస్వాముల చేతుల్లో సంపన్నుల చేతుల్లో, రాజకీయ పలుకుబడిగల వారి చేతుల్లో పడి ఈ 25 సంవత్సరాల నుండి స్వార్థానికే ఉపయోగ పడింది. ఈ పోర్టిపోలియాను నిర్వహిస్తున్న మంత్రిగారు వికర్ సెక్షన్ నుండి వచ్చినవారే గత 20

సంవత్సరాలలో కోఆపరేటివ్ మూవ్‌మెంటులో అనుభవం సంపాదించిన వారే. అందుకే సెంట్రల్ బ్యాంక్ లోన్స్‌లో 50 పర్సంటు స్మాల్ ఫార్మర్స్‌కు, పీకర్ సెక్షనుకు ఇవ్వాలని ఆర్డరు వేశారు. దీని వల్లనే, ఆటో రిక్షాలు, టాక్సీలు, బార్బర్స్ వీరికి సంబంధించి కొన్ని సొసైటీలు పర్సాటు చేస్తున్నారు. ఫిషర్‌మెన్, సాల్ట్ వర్కర్స్ ఎగ్రికల్చరల్ లేబరు, కాంట్రాక్టు లేబరు వీరికి సంబంధించి సొసైటీలు పర్సాటు చేయటానికి ఆశక్తి చూపిస్తున్నారు. అందుకు వారిని అభినందించవలసినదే. కాని మన రాష్ట్రంలో ఈ జిల్లా మార్కెటింగ్ సొసైటీలు కాని, యింకా ఇతర సొసైటీలు కాని రాజకీయ పలుకుబడిగల వారి చేతుల్లో వుండి వారి ప్రయోజనాలకే ఉపయోగపడుతున్నవి. వారు, వారి బంధువులే భాగు పడుతున్నారు. కాబట్టి ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగకుండా వుండేదానికి కో-ఆపరేటివ్ చట్టాన్ని మార్చవలసిన అవసరం వుంది. పీకర్ సెక్షన్స్‌కు చాలా చేస్తున్నామని ప్రోగ్రాం యిచ్చారు. ఎట్లా చేయగలరు? ప్రస్తుతము వున్నటు వంటి సెటప్‌లో పీకర్ సెక్షన్స్‌కు ఏ మాత్రము లోన్స్ దొరకడానికి అవకాశము లేదు. వడ్డించేవారు అంతా సంపన్నులు, పేదవారికి యివ్వరు. కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు, సెంట్రల్ బ్యాంక్స్, మిగతా అన్ని కూడా సంపన్నుల చేతుల్లో వున్నవి. ఇది ఎట్లా వుందంటే గొర్రెలకు తోడెళ్ళను కాపలా పెట్టినట్లు వుంది. తోడేళ్లు కాపలా వుంటే గొర్రెలకు ఏమి న్యాయము జరుగుతుంది? అందువల్ల కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు నుండి యీ తోడెళ్ళను తొలగించడానికి పర్సాటు చేయాలి. ఇంకొక విషయము, సెంట్రల్ బ్యాంక్ గాని డిస్ట్రిక్టు మార్కెటింగ్ సొసైటీ గాని కన్‌స్యూమర్స్ సొసైటీ గాని అన్నిటిలో ఒకే కుటుంబానికి సంబంధించినవారు వుంటున్నారు. ఒకాయన సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంటు వుంటే, యింకొకాయన మార్కెటింగ్ సొసైటీ ప్రెసిడెంటు, మరొకాయన కన్‌స్యూమర్స్ సొసైటీ ప్రెసిడెంటు, యిట్లా ఒకే కుటుంబములోని వారంతా వుండి అనుభవిస్తున్నారు. ఆ పద్ధతి తొలగించడానికి కో-ఆపరేటివ్ ఆక్టులో మార్పు తీసుకరావాలి. తరువాత హరిజనులకు, గిరిజనులకు ఏదో వెల్ఫేర్ ప్రోగ్రాం పెట్టి డెవలప్ చేయాలని అంటున్నారు. వారందరు కూడా సెంట్రల్ బ్యాంక్సునుండి అప్పులు తెచ్చుకోవాలి, అందువల్ల వారికి లోన్స్ దొరకడము లేదు. గత 25 సంవత్సరాలుగా వారికి డెవలప్ మెంటు జరుగలేదు. ఇకనైనా పీకర్ సెక్షన్స్ కొరకు సెపరేట్ బ్యాంక్స్ పెట్టి మనము యివ్వాలనుకున్న డబ్బులో 50 శాతము ఆ బ్యాంక్స్‌లో పెట్టి వారికి యివ్వాలని పీకర్ సెక్షన్స్ నుండి వచ్చిన మంత్రిగారికి మనవి చేస్తున్నాను. అట్లా స్పెషల్‌గా పెట్టి చేయక పోతే పీకర్ సెక్షన్స్‌కు న్యాయము జరిగే అవకాశము లేదు. ముఖ్యమంత్రి గారు ల్యాండ్ రిఫార్మ్స్ తీసుకురావాలనే పట్టుదలతో వున్నారు, అందుకని కో-ఆపరేటివ్ మినిష్టరుగారు కూడా పట్టుదల చూపించాలి. పీకర్ సెక్షన్స్ యొక్క అభివృద్ధి కో-ఆపరేటివ్ మూవ్‌మెంటు మీద చాలా ఆధారపడి వుంది. దానిని విస్తృతము చేసి అన్ని రకాలైనటువంటి వృత్తి సంఘాలకు, వృత్తి దారులకు యీ కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ద్వారా లోన్స్ అందేట్లు చూడాలి, ముఖ్యంగా మనము ల్యాండ్ రిఫార్మ్స్ తీసుకువస్తున్నాము,గాబట్టి

సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ చాలా అవసరము. జాయింటు ఫార్మింగ్ సొసైటీస్, కలక్టివ్ ఫార్మింగ్ సొసైటీస్ గ్రామాలలో పెట్టాలి. జాయింటు ఫార్మింగ్ సొసైటీస్‌లో చేరడానికి యిష్టము లేనివారి సదుపాయం కొరకు సర్వీస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ చాలా అవసరము. దాని గురించి ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, కొత్తగా గ్రౌండ్ వాటర్ డైరక్టరేట్ అని ఒక దానినిపెట్టి ప్రాథమిక భూమితనఖా బ్యాంకులు వ్యవసాయ బావులకు అప్పు యివ్వాలంటే గ్రౌండ్ వాటర్ డైరక్టరేట్ నుండి సర్టిఫికేట్ తీసుకరమ్మంటున్నారు. ఎందుకంటే ప్రతి గ్రామానికి ఒక బావికి మించి సర్టిఫికేట్ యిచ్చినట్లు కనబడడములేదట. వారి వుద్దేశము ఒకటి అయివుండవచ్చు. విదేశాలలో బావులు త్రవ్వడమువల్ల భూగర్భ జలం అంతా అయిపోయి వారు యిబ్బంది పడ్డారట. అందువల్ల మన ప్రభుత్వానికి అనుమానము వచ్చిందేమో ఉన్నటువంటి బలము అంత అయిపోతుందేమోనని ఆ జలాన్ని పరిమితము చేసి వారికి ఒక బావి కంటే ఎక్కువ యిస్తావద్దని చెప్పినట్లు వుంది. గ్రౌండు వాటర్ డైరెక్టరేటు నుండి సర్టిఫికేటు లేనిదే యిరిగేషన్ వెల్‌కు ప్రాథమిక ఋణాలు అప్పులు యివ్వడానికి నిరాకరించడం జరుగుతోంది. దానివల్ల రైతులు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. నిజముగా ప్రొడక్షన్ పెంచాలంటే వ్యవసాయ బావులకు ఫిల్టర్ పాయింట్సు పెట్టి నప్పుడే పెంచగలరు. ప్రతిచోట అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాప్ చేస్తేనే వ్యవసాయ వుత్పత్తి ఎదుగుదల వేది నిర్వివాదాంశము. అటువంటప్పుడు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకపోయి అవసరమైన యీ గ్రౌండు వాటర్ డిపార్టుమెంటును రద్దు చేయాలని కోరుతున్నాను. పోతే ప్రయివేటు ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంకు అప్పులు యివ్వడం మానివేశాయి. పది ఎకరాల లోపువారికి యిస్తున్నామని అంటున్నారు. జూన్ ఆఖరువరకు ఇవ్వలేదు, జూలైలో కూడా ఇచ్చినట్లులేదు. కలహస్తీ సీజన్ అని కలహస్తీలో వున్నారట, కాని పది ఎకరాల రైతులకు క్రాప్ లోన్స్‌గాని టర్మ్ లోన్స్‌గాని ఏ బ్యాంకులు యిచ్చినట్లు కనబడడములేదు, కేవలము ఎల్. ఎం. బి. ఎస్. గాకుండా, పది ఎకరాల కంటే ఒక సెంట్ హెచ్చుగా వుంటే యివ్వడానికి లేదంటున్నారు. పదిఎకరాల ఒక సెలటు వుంటే వారు ఒక పెద్ద భూస్వామి మన మంత్రుల దృష్టిలో పది ఎకరాల ఒక సెంటు వుంటే ఆర్థికన్నెస్సు అన్వయిస్తుంది గాబట్టి ఏ బ్యాంకులు కూడా అప్పు యివ్వడంలేదు. పది ఎకరాల లోపు వారికి అసలే యివ్వడంలేదు. ఇది యథార్థమైన విషయము. పోతే ఎల్.ఎం.బి.స్.కు ఎలక్షన్స్ జరుగుతుంటే ప్రతి ప్రయినరీ బ్యాంక్‌లో నాలుగైదు వేల మెంబర్సు వుంటారు, వారు ఆ బ్యాంకు హెడ్ క్వార్టర్సుకు వచ్చి కార్యవర్గాన్ని ఎన్నుకోవడమనేది చిన్న విషయముగాదు, ఎంతోఖర్చు అవుతోంది అవినీతి చెరుగడానికి అవకాశము కనబడుతోంది. అందుకొరకు పీలైనంతవరకు యింజైరక్టు ఎలక్షన్‌కు పద్ధతి మార్గము వుంటే దానిని అన్వేషించాలని కోరుతున్నాము. పోతే డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ కెమికల్ ఫర్టిలైజర్స్ గురించి ఎం. పి. సి. ఎఫ్, అది మాత్రము చాలా

ఘోరంగా వుంది. మల్టీపర్పస్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా మనము భర్టిలైజర్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము. ఆ సొసైటీస్ నూటికి 90 డీఫంక్టు అయినాయి. డిఫంక్టు అయిపోయి భర్టిలైజర్స్ తెచ్చుకొని కూడా అమ్మి తిరిగి డిస్ట్రిక్టు కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి చెల్లించకుండా మిస్ ఎప్రోప్రియేషన్ చేసి భర్టిలైజర్సు లేవడం మానివేసి రైతులకు అందుబాటులో లేకుండా చేశారు కొన్ని మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీస్ డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్సులోనే భర్టిలైజర్సును అమ్మివేసి రైతులకు అందకుండా చేస్తున్నాయి. అందుకని డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ భర్టిలైజర్స్ గురించి జాగ్రత్త తీసుకోవలసిన అవసరముందని చెబుతున్నాను. పోతే సెనంట్స్ కోఆపరేటివ్ సొసైటీస్ అనండి, లేకపోతే కోఆపరేటివ్ ఫార్మింగ్ సొసైటీ అనండి, ఏదైనా, మచ్చుకు నేను ఒకటి చెబుతాను. చెల్లూరు జిల్లాలో తిక్కవరం అనేచోట ఒక సొసైటీ వుంది. ప్రభుత్వము 200 ఎకరాల భూమిని సాగుకు అని యిచ్చింది, పట్టాకు యిచ్చింది, యీ 200 ఎకరాలలో 70, 80 మంది హరిజనులు వున్నారు, యీ సొసైటీలో-వారికి పట్టా యిచ్చింది గాని ఎద్దులు కొనుక్కోడానికి ప్రభుత్వము లోన్స్ యివ్వలేదు, మరమ్మత్తులు చేసుకోడానికి లోన్స్ యివ్వలేదు. వ్యవసాయము అభివృద్ధి చేసుకోడానికి లోన్స్ యివ్వలేదు. లోన్స్ ఇవ్వకుండా పట్టా ఇచ్చింది. దాదాపు 7, 8 సంవత్సరాల అయి వుండవచ్చు, వారికి పెట్టుబడి లేక సాగులోకి తేలేదు. అప్పులేనందువల్ల అయితే యీ 7, 8 సంవత్సరాల నుండి కిస్తు కట్టుమంటున్నారు, కట్టకపోతే యీ భూమిని తీసుకొని, సొసైటీ నుండి విడ్రాచేసి యిండివిడ్యువల్‌గా పట్టాలు యిస్తామని రెవిన్యూ డిపార్టుమెంటు శ్రైటెన్ చేస్తున్నది. అప్పు యివ్వకుండా 200 ఎకరాల భూమి మీద హరిజనులను సాగు చేయుమంటే వారు ఎట్లా సాగు చేయగలరు? అని మంత్రిగారిని అడుగుతున్నాను. పోతే హావర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ, టాక్సి డ్రైవర్స్ సొసైటీ, రిక్షా డ్రైవర్స్ కోఆపరేటివ్ సొసైటీ, ఏదైనా కాగితాల మీదనే రవబడుతున్నాయి. కాని, ప్రజలకు మాత్రము అధికారులు అందుబాటులో లేనందువల్ల సరిగా గైడ్ చేయనందువల్ల ప్రభుత్వము వుద్దేశించిన సహాయము మాత్రము వారికి అందడము లేదని మనవిచేస్తున్నాను. గూడూరు టౌన్‌లో హావర్ మెన్ కోఆపరేటివ్ సొసైటీ పెట్టాలని ప్రయత్నము చేస్తే యింతవరకు పెట్టించలేకపోతున్నాము. ఎందుకంటే అధికారులు పీకర్ పెడన్స్‌కు అందుబాటులో లేనందువల్ల సకాలములో సరైనటువంటి గైడ్ లేనందువల్ల యీ యిబ్బందులు పడుతున్నాయి. లేబర్ కోఆపరేటివ్ సొసైటీస్‌ను ఎంకరేజ్ చేయవలసిన కార్యత ప్రభుత్వము మీద వున్నప్పటికీ కాంట్రాక్టు వేయ్యి ఎంతవరకు మీరు యిస్తున్నారు లేబర్ కాంట్రాక్టు సొసైటీస్‌కు—కార్మికులకు ఒక సొసైటీస్‌గా ఏర్పడి యీ కాంట్రాక్టు పనులు చేసుకొని లాభాలు పొందాలని నిజమైన వుద్దేశము ప్రభుత్వానికి వుంటే ఎక్కడ ప్రిఫరెన్సు యిస్తున్నాడు. కోఆపరేటివ్ సొసైటీస్ ఫర్ డెస్టిట్యూట్స్ వుమెన్ అండ్ విడోస్‌కు 71—72 లో 9 సొసైటీస్‌కు 8 లక్షల 60 వేల అప్పు యిచ్చి వున్నారు. 72—73 లో 2 లక్షలు యివ్వబోతున్నారు. ఉద్దేశము ఏమిటి? ఏ ఫలితములు యిచ్చారు? నోటులో వూరుక నే ప్రశ్నలకు. ఫీజిబిలిటీస్ కు యిచ్చారనే లేదు, సద్వినియోగం కావాలనే

వుద్దేశము వుంచే స్పెసిఫిక్ పర్పస్‌కు యిస్తే, ఆ పర్పస్ సర్వ్ అయిందా లేదా అనేది తెలియడానికి ఫాలో ఆన్ యాక్షన్ వుండాలని కోరుతున్నాను. రైతులను ఆందోళన పరుస్తున్న విషయము, యీ నాడు రైతులు వంద రూపాయలు అప్పు తెచ్చుకొనే స్థితిలోలేరు, మళ్ళీ మనీలెండర్స్ దగ్గరకు వెళ్ళి ర్ రూపాయల వడ్డీ యిస్తామని చెప్పినప్పటికి మీ భూమి మీదకు మేము రాలేము, ఆర్డినెన్సు అడ్డు వుందని మనీ లెండర్స్ చెబుతున్నారు. ల్యాండ్ మార్టిగేజ్ బ్యాంక్సు ఇవ్వడము లేదు, సొసైటీస్ యివ్వడం లేదు, మరి అలాంటప్పుడు రైతులు ఏమి కావాలని ప్రశ్నిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) యం. యస్. పి. ప్రసాదరావు:—అధ్యక్షా, పేదవారికి ముఖ్యంగా షెడ్యుల్డ్ కులాలవారికి బాల్యంనుంచి సేవచేస్తూ వారి అభివృద్ధికోరకు సహకార సొసైటీస్ నిర్మాణంలో ఎక్కువగా కృషిచేస్తూ అనుభవంవున్న మన సహకార మంత్రి సుబ్బారావుగారు యీ విధంగా యీ పద్దును తయారుచేసి సమర్పించి నందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. సన్నకారు ప్రజలకు బలహీనవర్గాలకు సహాయం చేయడానికి వారి అభివృద్ధికి కృషిచేయడానికి యీ నలభై లక్షలు కాకుండా సంవత్సరానికి ఒక కోటి రూ. లు కేటాయించినట్లయితే బాగుంటుంది. ఇంకేకాకుండా రిజా యానిట్స్, మోటారు యూనిట్స్‌కు ఉత్సాహంగా ఉండే విధంగా రాష్ట్రం మొత్తంమీద ఎక్కువగా సొసైటీస్ నిల్పించి వారి అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను. యఫ్. యల్. సి. సొసైటీలను బాంక్సులో చేర్చుకోకుండా ఉన్నారు. ఇలా చేర్చుకోనందువలన వారు వ్యవసాయం చేసుకోవాలంటే వారికి అప్పులు తీసుకోడానికి వీలు ఉండడంలేదు. కాబట్టి యఫ్. యల్. సి. సొసైటీలను బాంక్సులో చేర్చుకునేట్లుగా ఏర్పాటుచేయాలని కోరుతున్నాను లాబర్ కాంటార్క్టు సొసైటీలున్నాయి. ఆ సొసైటీలకు పనులు కాంట్రాక్టుకు ఇవ్వడంలేదు. ఏ పని అయినా ఏ శాఖ అయినా సొసైటీలకే కాంట్రాక్టు ఇవ్వాలి. అలాగ కాకపోతే మనం ఉద్దేశించిన ఉద్దేశం నెరవేరదు. ఇప్పుడు పదివేల రూ.ల వరకూ వారికి కాంట్రాక్టుకు ఇవ్వాలని ఉంది. ఇప్పుడు తయారుచేసిన చట్టం ప్రకారంగా పదివేల రూ.ల వరకే ఇవ్వాలి. ఇప్పుడు ధరలు పెరిగాయి కాబట్టి యీ పదివేల రూ.లు పది వేల రూ.లకు పెంచాలని కోరుతున్నాను. లంక సొసైటీస్ యఫ్. యల్. సి.స్ మూడు సంవత్సరములనుంచి చామాపామ బట్టి ఉన్నాయి. ఇచ్చట పెద్ద పెద్ద భూస్వాములు రేట్లు పెంచడంవలన లంకలో రేట్లు పెచ్చుగా ఉన్నాయి. వారికి పంటలు లేక వరదలువచ్చి యిబ్బందిగా ఉన్నది. వారికి పంటలు లేవు కాని అప్పు మాత్రం మిగిలింది. కాబట్టి రేట్లు తగ్గించి నామినల్ రేటు వారికివ్వాలి. పెద్దవారు భూస్వాములు సొసైటీలకు అధ్యక్షులుగా ఉండి అక్రమాలు చేస్తూ బలహీనవర్గాలకు దొరకకుండా బ్లాక్-అపరేటివ్ సొసైటీలో డబ్బు తింటున్నారు. మనం ముఖ్యంగా పేదలకు బలహీనులకు సహాయం చేయాలి కాబట్టి అటువంటి సొసైటీలను లిక్విడేట్ చేయాలి. తరువాత సెంట్రల్ బాంక్సులో ఇంతవరకూ షెడ్యుల్డు కులాలవారికి స్థానంలేదు. వారికి ఆ బాంకులలో స్థానం కలిగించాలని

కోరుతున్నాను. బంజరు లంక భూములకు సంబంధించిన వ్యవసాయ వ్యక్తిగత హామీ పైన అప్పులు యిచ్చేటట్లుగా సొసైటీలు పర్మాటుచేయాలని కోరుతున్నాను. బలమైనవారు పెద్ద భూస్వాములు సొసైటీలలో స్థిరంగా ఉండడానికి, స్వంతం చేసుకొనడానికి అవకాశం లేకుండా రెండు టరమ్సు కంటే మించే సొసైటీలలో ఉండకూడదన్నారు. అది స్ట్రిక్టుగా అమలు జరిగేటట్లుగా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీ - మిస్టర్ స్పీకర్ సర్ - అమృత్ బాంకీ కే తాల్లుక్ సే జో డిమాండ్ పేష్ కియే గయే హైం ఉస్కే తాల్లుక్ సే మైం చాహూంగా కే అమృత్ బాంకీ కే ప్రోగ్రామ్ కో అగర్ హమ్ మంజమ్ తరీకే పర్ అర్ వసీ బునియాదోం పర్ చలాయేం తో హమారే సామ్నే కోయీ ఏక్ బాఖాయిదా మంజమ్ ప్రోగ్రామ్ హో తో ఠీక్ హై. షహర్ హైదరాబాద్ మేం కయీ మసాయిల్ పైదా హోచుకే హైం - ఏక్ సర్ఫ్ ట్రాఫిక్ కా మసలా హై పోలీస్ కహ్తీ హై కే ట్రాఫిక్ ఇస్ కదర్ జ్యాదా హోచుకీ హై కే హమ్ రిక్షావోం కో మజీద్ లైసెన్స్ నహీం దే సక్తే - దూస్రా మసలా యే హై కే షహర్ మేం బేరోజ్గారీ బహుత్ జ్యాదా హై - కోఆపరేటివ్ సొసైటీస్ చలాయే జారహే హైం షహర్ మేం ఆటో రిక్షా కీ తాదాద్ బఢాయీ జారహీ హై - తాకే రిక్షావోం కీ తాదాద్ కో ఘటాయా జాసకే - ఠీక్ హై - లేకిన్ హమ్ దేఖ్ రహే హైం కే ఆటో రిక్షా కీ జో కోఆపరేటివ్ సొసైటీస్ బనాయీ గయీ హైం - ఉన్మేం సినకరోం లోగ్ దిల్చస్పీ లేరహే హైం - లేకిన్ అఫ్సోస్ కే సాథ్ కహ్నా పడ్తా హై కే ఆటో రిక్షా హాసిల్ కర్నే కే లిఏ లోగోం కో దో దో తీన్ తీన్ బర్స్ తక్ ఇంతిజార్ కర్నా పడ్తా హై - జిస్ కీ వజహ్ సే ఉస్ కీ ఆఫాదియత్ ఖత్మ్ హోజాతీ హై - ఇస్కే సాథ్ సాథ్ ట్యాక్స్ వాలోం కే లిఏ కోఆపరేటివ్ సొసైటీస్ బనాయే గయే - మైం నే ఖుద్ భీ ఇస్ మేం దిల్చస్పీ లేకర్ సొసైటీస్ బనానే మేం మద్ద్ దీ హై - లేకిన్ ముఝే యే దేఖ్కర్ దుఖ్ హోతా హై కే దో దో బర్స్ తక్ మోటర్స్ నహీం మిల్తీం - ఔర్ జబ్ మిల్ జాతీ హైం తో ఇస్ఫాత్ భీ పురానే ఖానూన్ కే తహ్త్ వసూల్ కియే జాతే హైం - యే ఖానూన్ పాంచ్ సాల్ పహ్లే బనాయే గయే థే - లేకిన్ అబ్ ఉన్ కీ ఖీమ్తేం బఢ్ గయీ హైం - ఔర్ ఉన్కీ మాలీ హాలత్ ఇస్ ఖాబిల్ నహీం రహీ కే వో పాంచ్ సాల్ పహ్లే కే ముఖర్రర్ కర్దా ఇస్ఫాత్ అదా కర్ సకేం - ఔర్ అగర్ వో ఇస్ఫాత్ అదా కర్తే హైం తో ఉన్కో అప్నీ బీవీ ఔర్ బచ్చోం కా పేట్ పాల్నా హోతా హై - అగర్ ఇస్ఫాత్ వక్త్ పర్ అదా నహీం కర్తే హైం తో ఉన్కీ గాడీయాం జప్త్ కర్లీ జాతీ హైం - ఔర్ ఉన్ లోగోం కో మజీద్ పరేషాన్ హోనా పడ్తా హై ఇస్ లిఏ బెహ్తర్ యే హోగా కే మౌజూదా హాలత్ కే తఖాజోం కో దేఖ్తే హుయే ఇస్ఫాత్ కో ఆసాన్ రఖా జాయే ఔర్ జ్యాదా సే జ్యాదా ఇస్ఫాత్ మేం రఖ్మ్ వసూల్ కీ జాయే తో మునాసిబ్ హై -

షహర్ హైదరాబాద్ కీ ఔర్ ఖుసూసన్ పురానే షహర్ కీ హాలత్ బహ్ దిన్ దిన్ గిర్తీ జారహీ హై - ఇస్ తాల్లుక్ సే మైం యే కహూంగా కే కోఆపరేటివ్ మినిస్టర్ - మీనిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్ ఔర్ హౌజింగ్ మినిస్టర్ యే తీనోం బైఠ్కర్ గౌర్ కరీన్ కే పురానే షహర్ కీ ఖస్తా హాలత్ కో కిస్ తరహ్ ఠీక్ కియా జాసక్తా హై - జిస్ తరహ్ హరిజనోం కే లిఏ హౌజింగ్ సొసైటీస్ బనాయీ గయీ హైం ఉసీ తరహ్ షహర్ కీ హాలత్ బెహ్తర్ బనానే కే లిఏ హౌజింగ్ సొసైటీస్ బనాయీ జాయీం ఔర్ ఉస్కే లిఏ

امداد باهمی کی انجمنوں سے مدد لیجائے میونسپل اڈمنسٹریشن سے بھی مدد لی جائے تو میں سمجھتا ہوں کہ شہر میں جو غلاظت ہے وہ دور ہوسکے گی اگر سسٹیمٹک طریقہ پر ہم آگے بڑھیں تو شہر کی خوبصورتی میں اضافہ ہوگا ۔ اس میں شک نہیں کہ ان کاموں کے لئے تھوڑا سا وقت درکار ہوگا ۔ منسٹروں میں باہمی رابطہ ضروری ہے اگر یہ منسٹرس مل کر بیٹھیں تو یہ کام ہوسکتا ہے۔ لیکن ہونا یہ ہے کہ یہاں تقریریں ہوتی ہیں ۔ اور اوسکا جواب بھی دیا جاتا ہے۔ لیکن نتائج کچھ بھی برآمد نہیں ہوتے ۔ عوام میں یہ احساس پیدا ہورہا ہے کہ کروڑہا روپیہ کے مطالبات پیش کئے جاتے ہیں اپوزیشن کی جانب سے تنقید کی جاتی ہے۔ لیکن نتائج خاطر خواہ نہیں نکلتے ۔ میں نے جو تجاویز منسٹرصاحب کے سامنے رکھے ہیں اون کو قبول کرلیاجائے تو میں سمجھتا ہوں کہ اسکے مفید نتائج برآمد ہونگے ۔ شہر میں پھیلی ہوئی بیزروگاری کو دور کرنے کے لئے بہت سی اسکیات ہیں لیکن میں چاہونگا کہ اس اس کے لئے آسان شرائط رکھے جائیں اور اور بائی لاز بھی آسان قسم کے رکھے جائیں رکشارانوں کی انجمن امداد باہمی بنائی جائے ۔ آپ کے اصول تو اچھے ہوسکتے ہیں لیکن ایک رکشا چلانے والا پڑھالکھا نہیں ہوتا اس لئے جب مدد لینے کے لئے وہ آپ پاس آئے تو آپ کے محکمہ کی طرف سے اوسکو بینک سے قرض دلوانے کا انتظام کیا جائے تا کہ وہ اپنے لئے ایک ذاتی رکشا فراہم کرسکے ۔ ورنہ اوسکو روزانہ دو تین روپیہ مالک رکشا کے حوالے کرنا پڑتا ہے۔ جس طریقہ سے آٹور کشا اور ٹیکسی کے لئے انجمن بنائی گئی ہیں اوسی طرح رکشا والوں کے لئے انجمن امداد باہمی بنائی جائے تا کہ وہ لوگ ذاتی سیکل رکشا کے مالک ہوسکیں ۔ کوآپریٹیو سوسئٹ کا مقصد ہیکہ اس سے غریب لوگوں کو فائدہ پہونچے لیکن آج کل کوآپریٹیو سوسئٹ اس طرح چل رہا ہے کہ غریب اور بھی غریب ہوتے جارہے ہیں ۔ اور دولتمند فائدہ اٹھارہے ہیں ۔ آخر میں میں منسٹر صاحب سے کہونگا کہ وہ سیکل رکشا کی انجمن بنائیں اور پرانے شہر میں اولڈ سٹی ہاوزنگ سوسایٹی بنائیں تا کہ لوگوں کے رہنے کے لئے مکان مل سکیں ۔

(శ్రీ ఓ. వెంకట సుబ్బయ్య (వెంకటగిరి) :— అధ్యక్షా, ముందుగా ఒకటి మనవిచేస్తున్నాను. పత్రికా విలేకరులకు ఒక మనవి. నా పేరు వి. వెంకట సుబ్బయ్య అని, పి. వెంకట సుబ్బయ్య అని, డి. వెంకట సుబ్బయ్య అని రకరకాలుగా వస్తున్నారు. దయచేసి ఓ. వెంకట సుబ్బయ్య అని వ్రాయాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

అధ్యక్షా మన సహకార శాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి పద్దును హృదయపూర్వకంగా బలపరుస్తూ కొన్ని సూచనలు వారికి చేస్తున్నాను. ఈ పద్దుకు 2,87,88,000 రు. లు కేటాయించారు. ఇది ఒక విధంగా సంతోషం, ఒక విధంగా దుఃఖం కలిగిస్తున్నది. ఎందువల్లనంటే—ఎక్కువ డబ్బును కేటాయిచే నదిని

యోగం కాలేదని మెంబర్సు విమర్శించడంవల్ల ఒక విధంగా సంతోషం దుఃఖం ఎందుకంటే—ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయం కాబట్టి ఎక్కువగా ఇచ్చి ఉంటే బాగుండునని మనవిచేస్తున్నాను. తరువాత ఈ సహకార సంఘాలలో కొన్ని విషయాలు మిత్రులు చెప్పారు, నేను కూడా లాస్టు ఇయర్ చెప్పాను. సహకార సంఘాలలో చక్కటి సహకార భోజనం చేసేదానిలో ఉందని మనవిచేసారు. అది వాస్తవమని తమద్వారా మనవిచేస్తున్నాను. అయితే ఈ సంవత్సరం ఇందులో ఒక ప్రత్యేకత ఉంది. ఈ నోటు చూస్తే ఈ సహకార సంఘాలు సమాజంలోని బలహీన వర్గాల సముద్ధరణకు ఎక్కువ పాటు పడినట్లు కనిపిస్తున్నది. 1971-72 వరకు46.68 లక్షల రు. లు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం 102.62 లక్షల రు. లు వరకు వ్యయం చేయదలచుకున్నారు. అందుకు చాలా సంతోషం. ఈ విషయం గౌరవనీయులైన మంత్రిగారిని అభినందిస్తున్నాను. తరువాత సొసైటీ విషయాలు గురించి ఆలోచిస్తున్నారు. మా తాలూకాలో చూస్తే అప్పుడే లిక్విడేట్ అయిపోయినాయి. ఇవి సక్రమంగా పని చేయనందువల్ల లిక్విడిట్ అయిపోయినాయి. మా తాలూకాలో రూరల్ బ్యాంకు ఉంది, అది లిక్విడేట్ అయిపోయింది. మైన్సు సొసైటీ ఉంది. అది లిక్విడేట్ అయిపోయింది. మహా సముద్రం సొసైటీ అని ఉంది. వేమ దానిని గురించి ఒక ప్రశ్న కూడా ఇదివరకు ఇచ్చాము. అందులో ఒక పెద్ద మనిషి 24 లక్షలు భోంచేసారు. అవి ఇతరులమీద ప్రవాసాడు. కోర్టులో కేసు చేసారు. కనుక ఇటువంటి విషయాలలో ప్రభుత్వంవారు ఎక్కువ శ్రద్ధ వహించి ఇటువంటి పెద్ద మనుష్యులను సహకరించకూడదని నుంచవిచేస్తున్నాను. తరువాత సన్నకారు రైతులకు, వేద రైతులకు, కార్మికులకు ఒక పథకం ఏర్పాటు చేసి ఉన్నారు. అది నల్గొండ, కడప, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో ఏర్పాటు చేసాను. చాలా సంతోషం వెనుకబడిన జిల్లాలు ఇంకా ఉన్నాయి. మా జిల్లాలలో 11-2 తాలూకా తప్ప మిగిలిన తాలూకాలన్నీ వెనుకబడినవే. అందువల్ల మా జిల్లాకు కూడా ఈ పథకాన్ని మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. మా తాలూకాలో ఎలక్ట్రిసిటీ కన్జర్సు స్కీము వచ్చింది. చిన్న రైతులందరికి అప్పులు కావాలి. మేము దానికి దరఖాస్తులు కూడా పెట్టాము. వానిని వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. తరువాత రిక్షా సంఘాలు అని చెప్పారు. 4 సంఘాలకు స్టేట్ గవర్నమెంటు 107 ఇచ్చింది. సెంట్రల్ గవర్నమెంటు 140 ఇచ్చింది. మొత్తం 247. అయితే రాష్ట్రంలో తిరిగేవి 165 అన్నారు. మిగిలిన 92 రిక్షాలు ఏమైపోయాయో పరిశీలించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. తరువాత వినియోగదార్ల స్టోర్సు 727 ఉన్నాయని అన్నారు. వీటిని ఇంకా ఎంత తగ్గిస్తే అంత మేలు అని నా ఉద్దేశం. ఎందువల్లనంటే ఈ స్టోర్సు పేరుకు మాత్రం ఉన్నాయి. కాని చక్కగా జనసేవ లేనిది ప్రభుత్వానికి కట్టకుండా ఉండే దానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి వీటిని ఎంకరేజ్ చేసేకంటె డిస్ కరేజ్ చేయడం మేలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. తరువాత ముద్రణ సహకార సంఘాలు, కార్మిక సహకార సంఘాలు అని చాలా చెప్పారు. అన్నింటి కంటె ఈ కార్మిక సహకార సంఘాలు ఎక్కువగా మ్రగ్రనర్యులు వృద్ధి చేయించి చిన్న రైతులకు, కార్మికులకు ఎక్కువ సహాయ పడవలసిందిగా

కోరుతున్నాను. ముఖ్యంగా ఇప్పుడు ఎస్టైన్‌మెంటు జరుగుతున్నది. మనం లీజు పట్టాలని తయారు చేసాము దానిని బాగు పరుచుకోవాలంటే ఎక్కడా కూడా అప్పులు పుట్టడం లేదు. మీ రూల్సును ఏమైనా మార్చి హరిజనులకు, గిరిజనులకు వెనుకబడిన ప్రజలకు ఈ ఎస్టైన్‌మెంటు లాండ్సుకి అప్పులు ఇప్పించే ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఈ సహకార సంఘాలలో పలు విధాల ప్రయత్నించి వీనిని సరైన పద్ధతులలో నడిపించాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :— అధ్యక్షా, నాన్ కోఆపరేషను డిమాండుని మంత్రిగారు ప్రవేశపెట్టారు. వారే సహకారంతో కోఆపరేషను చేయడం లేదు. ఇవి నాన్ కోఆపరేషను డిమాండ్సు అనడంలో సందేహం లేదు. ఏదైనా డిమాండ్సు వచ్చినప్పుడు వాటిని పెట్టేటప్పుడు తమ డిమాండు యొక్క వద్దు ఎంతైతే ఉంటుందో అది కనపడడం ఆచారం. కాని ఎందుకో ఆ క్రమం వారు ప్రవేశపెట్టే డిమాండుతో తీసుకోలేదు. కాకపోతే అది అంతా వెలకగా వెలకగా, ఆక్కడ కొంత అక్కడ కొంత ఏమైనా దొరికితే అది అంతా ఒక చోటికి చేరిస్తే అది కోఆపరేషను అయిపోతుందేమో తప్ప ఇతర డిమాండ్సును చూపించినట్లు వారు ఇందులో చూపించలేదు. ఈ నాన్ కోఆపరేషను ఆ మంత్రిగారికి క్రింద అధికారులు ఈ రకంగా తగలగట్టడం విచారకరం. వీది ఎట్లా ఉన్నా 2,87,89,000 రూపాయల డిమాండును మనకు ఈ రోజు ఇచ్చినటువంటి ఎజండా కార్యక్రమంలో చూపించినారు. సరే, ఈ కోఆపరేషన్‌లో ఉన్నటువంటి అవకతవకలు గురించి మిత్రులు అభిప్రాయాలు వెలిబుచ్చారు అక్కడ ఏ విధంగా కాజేస్తూఉంటారనేది. ఈవిధంగా కాజేయడం అనేది ఈ ఒక్క డిపార్టుమెంటులోనే కాదు, అన్ని డిపార్టుమెంట్సు అట్లాగే తయారైనాయి. అయితే ఇది ప్రజలకోరకు ఈ కోఆపరేషన్ పద్ధతిలో డబ్బు సహకారము ఇవ్వగలిగిందా, ఎంతవరకు ఇవ్వగలిగింది అంటే ప్రభుత్వము దానికి అంగీకరించింది. వారు ఇచ్చిన డిమాండు వివరణలో సహకారోద్యమ సమస్యలను వీటో ఒక ప్రభుత్వ శాఖలోని అసమర్థతకు, అవినీతికి సంబంధించిన సమస్యలుగా భావించారు. వాస్తవానికి మన భవిష్యత్తు యావత్తు అభ్యుదయ స్థితిలో ఉన్నదని గమనించాలి. ఈ మాత్రము మంత్రిగారు చెప్పినందుకు సంతోషము. కాని దీనిని సంస్కరించడానికి అలాగే పట్టుదలతో చేస్తారని విశ్వసిస్తున్నాను. ఒక దురభిప్రాయము మనకు ఉన్నది. ఈ డబ్బు ఏదైతే ఉన్నదో ప్రభుత్వముది ఆ డబ్బు ప్రజలకు ఇచ్చారు. కొన్ని సొసైటీలలో కొన్ని లక్షల రూపాయలు తినేశారు. అది ఎన్కయిరీ చేయిస్తాము, పోయినటువంటి డబ్బును రాబట్టడానికి ప్రయత్నం చేస్తామని తృప్తిపడుతుంది ప్రభుత్వము. కాని ఆ ప్రభుత్వమే ఇది ప్రజల సొత్తు అనుకొంటేమాత్రము ఈ విధంగా కోటాను కోట్లు దుర్వినియోగము జరుగుతూఉంటే అది ప్రజలసొత్తు అయినప్పుడు దీన్ని గురించి అడిగేవాళ్ళు ఉన్నారని తెలిసినప్పుడు, దానిని అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకోడానికి ఈ ప్రభుత్వముగాని అనధికారులుగాని శ్రద్ధవహించకపోతే

ఇక ఈ కో ఆపరేషన్ ఏమికావాలో భగవంతునికే తెలియాలి. ఇది జవాబు దారిగా ఉన్న ప్రభుత్వముకాదా ? సహకార సంఘాలద్వారా చిన్న రైతులకు డబ్బుఇస్తామని చాలా గొప్పగా మనము చెప్పుతున్నాము. నిజంగా ఇది ఈరోజు మాటలలో ఉన్నది. లాండ్ మార్ట్‌గేజి బ్యాంకులనుంచి 2½ ఎకరాల లోపుల ఉన్నవారికి డబ్బు ఇవ్వాలని ప్రభుత్వము ఆదేశించిందని మన ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలోకూడ ప్రకటించారు. కాని మిగతాచోట్ల సంగతి వాకు తెలియదుగాని మహబూబ్‌నగర్ జిల్లాలో చిన్నరైతులు అందరుకూడ అప్పులు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నారు. వాళ్ళకు అప్పులు అందడంలేదు. ఈ జిల్లా తాలూకా మార్కెటింగ్ సొసైటీలద్వారా లక్షల రూపాయలు దుర్వ్యయము అవుతున్నదని తెలిసి ఏమి చర్య తీసుకొన్నారు ? ఈ జిల్లా మార్కెటింగు సొసైటీలలో జిల్లా పరిషత్ చైర్మన్‌కు సంబంధించి వాళ్ళ కొడుకులు, అల్లుళ్ళు, వాళ్ళ బంధువులు ఈ కమిటీలోకి తీసుకొనబడుతారు. ఒక్కొక్క సొసైటీలో 8 లక్షలు మొదలుకొని 40 లక్షల వరకు కాజేసిన సందర్భాలు ప్రభుత్వదృష్టికి వస్తూఉంటేకూడ, వాటిని ప్రభుత్వం పరిశీలించడంలేదు. ఆ విధంగా ఉన్నప్పుడు, వాళ్ళు యింకా కొంత డబ్బు సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఫర్టిలైజర్సు భోగట్టాచూస్తే, ఈ ఫర్టిలైజర్సు ఆ కమిటీసుకు ఇవ్వడంద్వారా లక్షలు దుర్వినియోగముచేసి అవి రాకుండాచేసి ఆ విధంగా సహకార సంఘాలకు తీరనిదెబ్బ తీసిన సంగతి తెలుసు. అలాంటి పెద్దమనుష్యులు ఈ రకంగా చేస్తూఉంటే, ఇది ప్రభుత్వము ఆరికట్ట లేకపోతే, ఇది ఒకవిధంగా అటువంటి దుర్వినియోగానికి దోహదము చేసినట్లు అవుతుందని ప్రజలు ఎందుకు అనకూడదు. ఇకసూపర్ బజార్లు పెట్టారు. వీటి ద్వారా ఎవరు లాభపడుతున్నారంటే, ఆ ఉద్యోగులు లాభపడతారు. జిల్లాలలో పెట్టినటువంటి ఈ సూపర్ బజార్లుద్వారా ఆ కమిటీ అధ్యక్షులువారు కాజేయడానికి అవి ఉపయోగపడుతున్నాయేతప్ప మిగతా ఎవరికి ఉపయోగపడడంలేదు. అందువల్ల ఈ సూపర్ బజార్ల విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఇంకొకటి ఎవరైతే ఈ సూపర్ బజార్లలో లక్షలు కాజేసినారో వాళ్ళనే మళ్ళీ ప్రసిడెంట్సుగా పెట్టడం జరుగుతున్నది. వాళ్ళకు డబ్బు ఇస్తున్నారు. అది ప్రభుత్వము డబ్బుకాదు, అది ప్రజలడబ్బు. మరి ప్రజలడబ్బు ఆ విధంగా దుర్వ్యయము అవుతూఉంటే దానిని అరికట్టడానికి ఏమీ ప్రయత్నం చేయడంలేదు ; అందుకు తగిన చర్యలు ఏమీ తీసుకోవడంలేదు. ముఖ్యంగా ఈ లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకుల ఎలెక్షన్సువద్దకి మాత్రము మార్చాలి. దానిలో కొన్ని వేలమంది మెంబర్లు ఉంటారు. సమితి ప్రసిడెంటు ఎలెక్షన్‌లో జరిగేంత తతంగము, కొన్ని వేలరూపాయలు ఖర్చుచేసే పరిస్థితి ఉన్నది. అందువల్ల ఆ ఎలెక్షన్ పద్ధతి మారాలి. ఏ గ్రామంలో ఎంతమంది సభ్యులు ఉంటారో ఆ సభ్యులు ఒకరిని డెలిగేట్‌గా పంపిస్తే, ఆ రకంగా క్రింది గ్రామాలలో డెలిగేట్సు అందరుకలిసి ఆ కమిటీని ఎన్నుకునే అవకాశము కల్పించాలి. వీలైనంత త్వరలో ఈ మార్పు తేవాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకంటే ఎక్కువచెప్పలేను. కాని మళ్ళీ ఒకసారి ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధికారులమ పాత్రిస్తున్నాను, ఈ డబ్బు ప్రజలడబ్బు, దీనిని కాపాడడంకోరకు మీరు ఇక్కడఉన్న గార్డియన్సు, దీనిని

దుర్వినియోగము చేస్తున్నందువలన వచ్చే ఫలితము విప్లవాత్మకంగా ఉండేరీతిగా చేయవద్దు, ఇప్పటికైనా, ఈ విషయాలన్నిటిని చర్చించి, పరిశీలించి, ఈ లోపాలను గమనించి, వీటన్నిటిని సరిదిద్దడానికి అఫిషియల్స్‌తోను నాన్–అఫిషియల్స్‌తోమ ఒక కమిటీవేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. సత్తిరాజు (శాళ్లరేవు) :—అధ్యక్షా, మంత్రివర్యులు ఈ సభకు సమర్పించిన ఈ డిమాండును నేను పూర్తిగా బలపరుస్తూ వారికి నేను కృతజ్ఞత తెలుపుకొంటున్నాను. మంగలవాళ్ళకు ఒక సొసైటీ, చాకలివాళ్లకు ఒక సొసైటీ, కుమ్మరివాళ్ళకు ఒక సొసైటీ, కూలివాళ్ళకు ఒక సొసైటీ, ఈ సొసైటీలన్నీ ఎందుకో అర్థం కావడంలేదు. ఈ సొసైటీలవల్ల ఎవరికి డబ్బు అందుతుందో వారు అర్థంకావడంలేదు. సొసైటీ ఉన్నదిగాని డబ్బులేదు అంటే ఈ సొసైటీలు ఎందుకు పెట్టాలి; ఎందుకు డబ్బు ఇవ్వడంలేదు, దీనిని మంత్రివర్యులు సావధానంగా విచారించి, పరిశీలనచేసి తగు చర్య తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. సొసైటీఅంటే కేవలం పేదవారికని చెప్పేదే సొసైటీ. సొసైటీ అనేది పేదవారికే కావాలి, ధనవంతులకు అక్కరలేదు. కాని ఈ సొసైటీ పెదవారికే అయినప్పటికి ఈ సొసైటీలో ధనవంతులకే స్థానముతప్ప, పేదవారికి అక్కడ ఏ రకంగామ స్థానము లేకపోవడం చాలా విచారకరమైన విషయము. సెంట్రల్ బ్యాంకులోకి చూడండి. అక్కడ అంతరు ధనవంతులే ఉంటున్నారు. డెలిగేట్‌గా గాని మెంబరుగా గాని పేదవారు ఉన్న సెంట్రల్ బ్యాంకును మేము చూడలేదు. అందుచేత ప్రతి సెంట్రల్ బ్యాంకులోను 1, 2 హరిజన స్థానాలు కల్పిస్తే బాగుంటుంది. ఆ రకంగాచేస్తే పేదవారికి న్యాయము చేకూరుతుందని మనవిచేస్తున్నాను. వీటిని పరిపాలించేటువంటి ధనవంతులు, పెద్దవారు 20 లక్షలు, 40 లక్షలు, 50 లక్షలు ఈ విధముగా తినివేస్తున్నారు అని ప్రతివారు చెప్పుతున్నారు. ఈ విధంగా ఎందుకు జరుగుతున్నది, ఎలాగు ధనవంతులు తినివేస్తున్నారు, దీనిని ఎలాగు ఆరికట్టాలి, అనేది పరిశీలన చేయవలసిన అవసరంలేదా. పేదవారికి తినడానికి అన్నము లేదు. ధనవంతులకే ఇంకా ధనము దొరుకుతున్నది. ఈ విధంగా దుర్వినియోగము, అక్రమము జరుగుతూఉంటే, పేదవారికి అన్యాయము జరుగుతుంటే దీనికి సంబంధించిన డిపార్టుమెంటుగాని, డైరెక్టరుగాని దీనినిచూస్తూ ఊరకుంటున్నారా లేక దీనిపైన ఏమి చర్య తీసుకొంటున్నారు ? ఎవరైనా వీరవాడు ఒక రూపాయి దుర్వినియోగము చేసినా, ఇన్వెస్టవచ్చినా వారివద్దనుండి నిర్దాక్షిణ్యంగా వసూలు చేస్తారు. మరి ధనవంతులు ఇంత అక్రమంగా, అన్యాయంగా అంత డబ్బు కాజేస్తూఉంటే ప్రభుత్వముగాని, డిపార్టుమెంటుగాని దీనిని ఎందుకు పరిశీలించకుండా ఉన్నదో అర్థంకావడంలేదు. సొసైటీలో అప్పు ఇవ్వడం అనేది పేదవారికేగాని ధనవంతులకు గాదు. సహకార సంఘము అంటే ఆ సహకారం పేదవారికి ఇచ్చేటటువంటిది అనే. కాని ఆ రకంగా ఈ సంఘాలు పేదవారికి ఉపయోగపడడంలేదు అని మనవిచేస్తున్నాను. చూడండి, 10 లక్షలు ఉన్న

భూస్వామికి అప్పు దొరుకుతుంది. కాని హరిజనునికి దొరకదు. అతనికి 10 ఎకరాలు భూమి ఉన్నదా అంటె లేదు, ఎక్కడనుంచి తెస్తాడు, భూమి, ఆస్తి, ఇల్లు లేకపోవటంవల్ల పేదవాడికి అప్పు ఇవ్వటంలేదు. పేదవారికి అప్పులిస్తున్నామని అంటారేమిటి ? పేదవాడికి అప్పు ఇవ్వము అసండి. మనిషి ఇండివిడ్యువల్ కెపాసిటీనిబట్టి. అతని వ్యక్తిత్వాన్నిబట్టి అతనికి అప్పు ఇవ్వాలి తప్ప, పేదవారిని హరిజనులను ఇల్లు చూపించమంటే, భూమి చూపించమంటే ఎక్కడ నుంచి చూపిస్తాడు ? హరిజనులకు వెయ్యి రూ.లు విలువచేసే ఇల్లు కూడ ఉండదు. అటువంటి హరిజనులు బ్యాంకులనుంచి అప్పులెట్లా తీసుకోగలరు ? హరిజనులకు, వికర్ సెక్షన్స్‌కు పేదవారికి అండదండలు సహకారం యీ డిపార్టుమెంట్ కలిగించకుండా ఉన్నది. ఈ సహకార శాఖ డైరెక్టర్ శ్రద్ధ వహించి సమానమైన సక్షతతో సమబుద్ధితో దీక్ష కంకణం వహించి యీ పేదవారికి సహకారం అందించి, యీ పేదవారిని పునరుద్ధరించవలసినదిగా కోరుతున్నాను. సహకార శాఖా మాత్యులు వికర్ సెక్షన్ నుంచి వచ్చిన మంత్రి గారు కాబట్టి వారు జాగ్రత్తగా పరిశీలించి, సింహావలోకనం చేసి, పర్యావలోకనం చేసి యీ వికర్ సెక్షన్‌కు సంబంధించిన సొసైటీలకు సరైన న్యాయం చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్షా, సాంఘిక సంక్షేమానికి సహకార ఉద్యమం అత్యవసరమైనటువంటిది. అందుకు సందేహం లేదు. దురదృష్టవశాత్తు ఇపుడు మన సహకార డిపార్టుమెంటు యీ మూల సూత్రాన్ని కాలదన్నిందని చెప్పవలసి ఉంటుంది. రాజకీయాలలో ఉన్నటువంటి దుష్ట లక్షణాలన్నీ యీ సహకార డిపార్టుమెంటులో సంప్రాప్తం అయినవి. ఎందుకంటె రాజకీయ నాయకత్వం యీనాడు సహకార ఉద్యమాన్ని తనకు కీలుబొమ్మగా తయారు చేసుకొన్నటువంటిది. వారు తమ డౌట్‌లను, తమకు ఉపయోగపడే మనుష్యులను యీ సహకార ఉద్యమంలో, కోపరేటివ్ బ్యాంకులలో, సెంట్రల్ బ్యాంకులో, సహకార సంస్థలలో చొరబడనివ్వటం—వారు పూర్తిగా ప్రభుత్వ ధనాన్ని, ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేసే దుస్థితి వచ్చింది. ఒక వికర్ సెక్షన్‌కు సంబంధించిన మంత్రిని సహకార ఉద్యమంలో వేసినంత మాత్రమున సహకార ఉద్యమం బాగుపడదు, ఈ సహకార ఉద్యమం బాగుపడాలన్నట్లయితే శాఖా బలమైన వ్యక్తిని ఇందులో వేయాలి. చిన్న సొసైటీ మొదలుకొని, పైన ఉన్నటువంటి కీలకమైన సొసైటీలవరకు—యీ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆక్రమించిన మనుషులు అందులో స్థానం కల్పించుకొని పదవి సంపాదించి డబ్బు దుర్వినియోగం చేయటమే ప్రధానంగా పెట్టుకొన్నవి. కాకినాడలో మార్కెటింగ్ కోపరేటివ్ సొసైటీలో ఆడిటింగ్‌కు వెళ్ళిన ఒక వ్యక్తిని అమాంతంగా ఫంచేశారు. అందులో ఉన్న అసామి ఆ సహకార ఉద్యమంలో డబ్బు తిని వేశాడు. అది ఆడిట్ చేస్తున్న వ్యక్తిని చంపివేశారు. అతడు అదృశ్యమైపోట్లు చెప్పారు. ఈ రోజు వరకు దానిని గురించి దిక్కూమొక్కూ లేదు. వేమ గత శాసనసభలో ప్రశ్నించాము. ఇప్పటికీ ప్రభుత్వం దానిని గురించి ఏమీ తెలియక

జేయలేదు. ఈ నాడు సహకార ఉద్యమంలో—కన్స్యూమర్స్ కోపరేటివ్ స్టోర్స్‌లలో ప్రభుత్వాన్ని ఆక్రమించిన మనుషులను పెట్టారు. అందులో లక్షల రూపాయలు దుర్వినియోగం అవుతున్నవి. వారు ముఖ్యమంత్రిని, ఇతర మంత్రులను ఆహ్వానించటం, మంత్రులతో మిత్రత్వం చేసుకొనటం, ఈ విధంగా ప్రజల సొత్తు దుర్వినియోగం అవుతున్నది. పూర్వం బ్రిటిష్ వారు పాలించినపుడు—సహకార ఉద్యమానికి కనీసం నీతి నియమము ఉండేది. ఇపుడు యీ డిపార్టుమెంట్ మంత్రి చెప్పినట్లు వినాలి. రాజకీయ నాయకులు చెప్పినట్లు వినాలి. తమ మనుష్యులు ఉన్న సొసైటీలను రిజిస్టర్ చేయటం, తమకు ఇష్టం లేని మనుష్యులు ఉన్న సొసైటీలను తొక్కకుండా చేయటం జరుగుతున్నది. మంత్రిగారు యీ మధ్య రిఫా సంఘాలు ఏర్పాటు చేస్తున్నారు. బాగానే ఉంది. అసలు అవి రిఫా సంఘాలుగా ఉన్నాయా, ఏమిటి, అన్నది విచారణ చేయాలి. పిఠాపురం, కాకినాడ, పెద్దాపురం మొదలైన చోట్ల తమ తమ డౌట్స్‌ను తమ మనుష్యులను ఎవరిని ఆ సొసైటీలలో పెడితే తమ ప్రత్యర్థులను ఎదుర్కొనవచ్చును, అమాయకులను మోసం చేయవచ్చును, అనే విధంగా వ్యవహారం సాగుతున్నది. ఈ శాఖ మంత్రిగారు అమాయకులు అయన అసమర్థతను చూసుకొని కొంత మంది డౌట్స్ తయారు కావటం వారిని తప్పుడు మార్గంలో పెట్టటం జరుగుతున్నది. రిఫా సంఘం రిజిస్టర్ చేయమని సుమారు 200 మంది డబ్బు డిపాజిట్ చేసిసప్పటికీ—కలెక్టర్ నుంచి సైవరకు నిర్లక్ష్యం చేసి—అది రిజిస్టర్ చేయకుండా ఉన్నారు. 30, 40 సంవత్సరాలక్రితం బ్రిటిష్ వారు పాలించే రోజుల్లో కాంగ్రెస్ వారు వారిక్రింద పనిచేసే రోజుల్లో రిఫా పుల్లర్ సొసైటీలను బ్యాంకులకు అనుబంధ సంస్థలుగా ఉంచుకొన్నారు. ఇపుడు సామాన్యమైన వర్కర్స్ సంఘాలను బలపరుద్దాము అనే విషయం లేకుండా ఒక సొసైటీ ఉండగా—తమ డౌట్స్‌తో ఒక సంఘం ఏర్పాటు చేసుకొని—ఒక సొసైటీ ఉండగా ఇంకొక సొసైటీ ఉండకూడదని అంటారు. ఒక సొసైటీ తమకు అనుకూలమైతే దానిని పునరుద్ధరిస్తారు. అది ఉన్నప్పే లెక్క వేసుకొంటారు. ఆ సొసైటీ తమకు అనుకూలం కాకపోతే అది లేనప్పే చెబుతారు. ఎవరైతే అవినీతి పరులో, ఎవరైతే తమ డౌట్స్‌గా ఉంటారో, వారిచేత, తమకు కావలసిన వారిచేత, ఒక సొసైటీ సృష్టిస్తారు. పూర్వం ఉన్న మంత్రిగారు కోపరేటివ్ మోటార్ టాక్సీ అని పెట్టారు. వారు ఆ డబ్బు తినివేశారు. వారిపైన చర్య లేదు. దాంట్లో రాజకీయ నాయకుల చెయ్యి ఉంది. డిపార్టుమెంటు చెయ్యి ఉంది. 100 సంవత్సరాలక్రితం కారల్‌మార్క్స్ ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్స్ రిపోర్టు ఆధారం చేసుకొని పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శించారు. నేను ఉద్యోగులలో నిజాయితీ లోపించి మంత్రులకు రాజకీయ వాదులకు తొత్తులుగా తయారైనారు. కాకినాడ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీ ఉంది. అందులో డబ్బు తినివేయటం వ్యాపారమైంది. కోపరేటివ్ డిపార్టుమెంట్‌ను కంప్లీట్‌గా ఓవర్‌హాల్ చేయాలి. 40 సంవత్సరాలనుంచి కోపరేటివ్ డిపార్టుమెంట్ యొక్క భోగట్టా నేను చూస్తున్నాను. పూర్వం బ్రిటిష్ కాలంలో ఉన్న నిజాయితీ ఇపుడు లేదు. ఇపుడు అమాయకులైన మంత్రిగారిని ఉపయోగించు

కొంటున్నారు. ఆయనను తప్పుడు మార్గంలో పెట్టి, తప్పుడు అలవాట్లలో పెట్టి యీ డిపార్టుమెంటు రోజులు గడపాలని చూస్తున్నది. మంత్రిగారిని అమాయకంగా ఉండవద్దని చెబుతున్నాను. ఈ కోపరేటివ్ డిపార్టుమెంటు చాలా కష్టపడి పని చేయాలి. పైనుంచి క్రిందవరకు దీనిని ఓవర్ హాల్ చేయాలని కోరుతున్నాను. చాలా మంది అవినీతిపరులు ఈ కోపరేటివ్ డిపార్టుమెంటులో స్థానం పొందారు. మంత్రిగారు ఏమీ చేయలేరు. ఎవరి రికమెండేషనో వస్తుంది. చేయకపోతే తమ హోదా పదవి పోతుందేమోనని భయంకరమైన పరిస్థితిలో పడిపోతున్నారు. ఈ దేశంలో సమర్థత కలిగినవారు, న్యాయ ప్రవర్తన కలిగినవారు ప్రజలయొక్క యోగక్షేమాలకు అనుకూలంగా ఉన్న వారు రాణిస్తారు గాని మిగిలినవారు రాణించరు. కోపరేటివ్ డిపార్టుమెంట్ గురించి చెప్పుకోవటమే సిగ్గుచేటని భావిస్తున్నాను.

శ్రీమతి సుమిత్రాబాయి :—ఊరికే జనరల్‌గా అట్లా చెబితే ఏమి లాభం? ఫలానా చోట ఇట్లా జరిగింది అని చెబితే చాలా బాగుంటుందని చెబుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—గౌరవనీయ్యురాలు వినడం పొరపాటు చేసినది అనుకుంటున్నాను. ఒక ఆఫీసర్ న్యాయంగా కాకినాడలో ఆడిట్ చేసేటప్పుడు వానిని చంపేశారు అన్నాను. ఇంకా అంతకంటె ఏమి కావాలి? ఫిఫ్టీ మెన్ కోఆపరేటివ్ సొసైటీ కాకినాడలో తినివేశారని చెప్పాను. అది పోయింది అని చెప్పాను. మార్కెటింగు సొసైటీ కాకినాడలో యున్నది. తినివేశారు అని చెప్పాను. అక్కడ వర్కర్స్ పెట్టుకొనే సొసైటీ కాకుండా షెల్ట్‌తో సొసైటీ సృష్టించారు అని చెప్పాను. ఇంకా కావాలంటే గ్రంథ్యురాలికి సావకాశంగా భోదిస్తాను.

శ్రీ రామచంద్రరావు కరనం (మెదక్) :—అధ్యక్షా, ఒకవైపు సోషలిజం వైపు నడవాలని ప్రభుత్వం నిర్ణయించుకొన్న రోజులలో సహకార సంస్థల యొక్క పాత్ర గణనీయంగా యున్నది. ప్రాథమిక సహకార సంఘాలు బీద రైతులకు చాల సహకారాన్ని చేస్తున్నాయి. చిన్న రైతులకు బీద రైతులకు వ్యవసాయాభి వృద్ధి కోసం ఋణాలు యిస్తున్నాము. 27.03 వరకు అమౌంట్ యిచ్చాము అని దీనిలో చెప్పినారు. అయితే అవి పని చేస్తున్న తీరు చూస్తే చాల విమర్శించ వలసిన అగత్యం ఎంతైనా యున్నది. కేంద్ర బ్యాంకులు ప్రాథమిక సహకార సంఘాలకు వ్యవసాయదారుల యొక్క క్రెడిట్ లిమిట్ మట్టి లోన్ యిస్తూ ఉంటే నాలుగు అయిదు ఎకరాలు ఉన్న రైతులకు 400, 500 కన్న ఎక్కువ లోన్ యిచ్చిన ఉదహరణ ఎక్కడా కనబడదు. చిన్న రైతు వాలుగైదు ఎకరాలు ఉన్న రైతు 200, 300 రూ.లు కేంద్ర బ్యాంక్ నుంచి అప్పు తీసుకుంటే వాని అవసరాలు ఏవిధంగా తీరుతాయి, వ్యవసాయానికి పెట్టుబడి ఏవిధంగా సరిపోతుంది అనేది ప్రభుత్వం ఆలోచించాల్సియున్నదని తమద్వారా మనవిచేస్తున్నాను కాని రైతులకు సరిపోయేటంత ఋణం క్రెడిట్ లిమిట్ పెంచి యివ్వగలిగినవాడే వారి యొక్క పరిస్థితి తగుపడుతుంది. వారు యితరులపైన ఆధారపడ

కుండా తన జీవనాన్ని గడపగలుగుతాడు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది అని మనవి చేస్తున్నాను. సహకార రంగంలో రైస్ మిల్లుల స్థాపన గురించి ఒక విషయం చెప్పదలచుకొన్నాను. అతుల వెచ్చించి రైస్ మిల్లులు కట్టబడ్డాయి, మార్కెటింగు ఫెడరేషన్ ద్వారా. కాని అవి ఎంతవరకు వరి చేస్తున్నాయనేది చాలా విచారకరంగా యున్నది ఉదాహరణకు మా జిల్లాలోనే 10 రైస్ మిల్లులు యించుమించుగా ఉన్నాయి, దానిలో రెండింటికి మాత్రమే కనెక్షన్స్ యివ్వ బడినాయి. మిగతావాటికి మెషినరి ఫిట్ అయింది. హాల్ కట్టబడ్డది. అన్నీ శేయబడ్డాయి. గాని అవి ఫంక్షన్ చేయడం లేదు. కాని కరెంట్ కనెక్షన్ లేదు. కరెంట్ లేని చోట అయిల్ యింజన్స్ పెట్టి ఫిక్స్ చేసి పెట్టినారు, వాటికి తాళాలు వేసి పెట్టినారు, ఈ విధంగా లక్షల కొలది డబ్బు ఈ రంగంలో వెచ్చించ బడి రైస్ మిల్లులు తయారై ఉపయోగానికి సిద్ధంగా ఉన్న తరుణంలో అవి ఎందుకు ఉపయోగించబడడం లేదు? ప్రభుత్వం పెట్టుబడి లేక వ్యాపారం చేయ జాలని స్థితిలో ఉంచే యితరులకు లీజ్‌పైన ఎందుకు యివ్వడం లేదని అడుగు తున్నాను. లాండు మార్ట్‌గేజ్ బ్యాంకులు ఏని చేస్తున్న తీరు చూస్తే చిన్న రైతులకుగాని, పెద్ద రైతులుగాని ఏ విధమైన ఋణపరపతి సౌకర్యాలు కలగడం లేదు. 10 ఎకరాల పైన ఉన్న వారికి పెద్ద రైతులకు అనే పేరుతో ఈ ఆర్డినెన్స్ నెపంతో ట్రాక్టరు లోన్ మిగతా లోన్ యివ్వడం మానుకొన్నారు. ఇక చిన్న రైతులకు కూడ సకాలంలో లోన్ యివ్వడం అనేది జరగడంలేదు. లోనింగు యించుమించుగా సహకార సంస్థలలో, ఎత్. ఎమ్ బి లలో అగిపోయింది. అంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. లిప్టు యిరిగేషన్ స్కీమ్ సందర్భంగా ఒక విషయం చెప్పదలచుకొన్నాను. నా కాన్‌స్టిట్యూయన్సీలో కొడపాక లిప్టు యిరిగేషన్ స్కీమ్‌కు ఎల్. ఎమ్. బి. ద్వారా లోన్ యివ్వబడింది. అయితే ఆ స్కీమ్ ఇంతవరకు అమలులోకి రాలేదు. ఇంకో నెల, 15 20 రోజులలో నీళ్లు యిస్తారేమో గాని రైతులకు అప్పుడు ఎల్. ఎమ్. బి. ద్వారా ఇవ్వబడ్డ లోన్ వసూలు కోసం అడుగుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను. ఆ స్కీమ్ పూర్తి కానేలేదు. అక్కడ రైతులు దీనివల్ల లాభం పొందలేదు. నీరు యివ్వబడనే లేదు. గత సంవత్సరం యిచ్చినామ్, అప్పుడే డ్యూ అయిపోయినారు అని వారి పైన నిర్బంధంగా వసూలు కోసం పోవడం ఎంతవరకు న్యాయంగా ఉన్నదని తమ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. వయబుల్ యూనిట్స్ వద్దకి క్రొత్తగా ప్రవేశ పెడుతున్నారు. ఈ వయబుల్ యూనిట్స్‌లో ఒక విధమైన లోపం ఉన్నది. దానిని సవరించవలసిన అగత్యం ఎంతైనా యున్నదని మనవి చేస్తున్నాను. ఈ వయబుల్ యూనిట్స్ రూపొందించి దాని ద్వారా అక్కడ సహకార సంస్థలు నడిపించాలనే ఉద్దేశ్యం, ఆ రెండు గ్రామాలకు సంబంధించిన వ్యవస్థలను సక్ర మంగా నడిపించాలని అక్కడ ఒక ప్రభుత్వ ఉద్యోగిని పెట్టాలనే ఉద్దేశ్యం కాగానే యున్నది. కాని వయబుల్ యూనిట్ పెట్టేటప్పుడు రెండు మూడు మైళ్ళ రేడియస్‌లో ఉన్నవి లేకపోతే ఆ ప్రక్క ప్రక్కవి ఉన్న పోపై టీలు కలిపితే కాగా ఉంటుంది గాని ఆరు మైళ్ళ పైన ఉన్నటువంటి అక్కడ ఒక స్టాపై టీ. అక్కడ

ఒక సొసైటీ, మధ్యన ఉన్న కొన్ని గ్రామాలను విడిచిపెట్టి దూర దూరంగా ఉన్న సొసైటీలను కలిపి వయబుల్ యూనిట్ యిస్తే యెంతవరకు సక్రమంగా పని చేయగలుగుతాయి అనే దానిని బాగా ఆలోచించి ఒక పరిధిలో ఉండి 2, 3 వ్యత్యాసాలలోపల ఉన్న సొసైటీస్‌ను కలిపి వయబల్ యూనిట్స్ చేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, కో—ఆపరేటివ్ డిపార్టుమెంటులో ఏవైతే ఉన్నాయో అవి సరిగా పని చేయడం లేదు. కాబట్టి కంప్లీట్ ఓవరాల్ చేయాలని కోరుతున్నాను. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ పీజంట్స్ బ్యాంక్స్‌గా ఉండాలి ఎట్లా ఉన్నది అంటే—जिसकी लाठी उसकी भैंस—అంటారు. ఆవిధంగా డబ్బుగల వాడికే డబ్బు యివ్వబడుతున్నది కాని వేదవాడికి డబ్బు యివ్వబడడం లేదు. లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ ఆఫీసర్స్, వారికి యిచ్చిన తరువాత కలెక్ట్ చేయడం మనకు బాగా తెలుసు. పటాన్స్‌లాగా వారు తయారు అవుతున్నారు. మినిష్టర్ గారికి తెలియకపోవచ్చు. తెలంగాణా వారికి తెలుసు. కా బూలు నుంచి వచ్చి యిక్కడ అప్పులు యిస్తూ ఉంటారు. రూపాయికి రూపాయి వసూలు చేస్తూ ఉంటారు, రైతేవారందరికి యిస్తారు. ఫస్ట్ రాగానే ఆ గేట్‌లో పెద్ద కట్టుబట్టుకొని నిలబడతాడు. వాడి భయానికి పడ్డితో సహా యిస్తూ ఉంటారు. వాళ్ళు పటాన్‌ల లెక్క తయారైనారు. ఈవాడు మనకు బాగా తెలుసు. మాన్‌సూన్ ఫెయిల్యూర్ కావడం చేత ప్రజలు ఎంతనో బాధలకు గురి అయ్యారు. వారి పశువులకు మేత లేకుండా, వారికి అన్నం లేకుండా యిన్ని బాధలకు గురి అయినా కూడ మీరు బ్యాంక్‌కు మాత్రం డబ్బు కట్టాలి అని వారి యింటిలో ఉండే కుండలు చేటలు బైట పెట్టిన సంగతి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. పశువులకు మేత లేదు అంటే చచ్చే పశువులను కూడ పట్టుకు పోయారు. నిన్న గాక మొన్న విన్నది ఏమంటే యింటిలో ఉన్న వారందరిని కూడ పట్టుకుపోయి బ్యాంక్ లదగ్గర కూర్చోబెడుతున్నారు. పిడ్డ పాప, భార్యతో సహా తీసుకుపోయి బ్యాంకుదగ్గర కూర్చోబెడుతున్నారు. డబ్బు యిస్తేనే సరి లేకుంటే లేదు అని. ఇంత కసాయి లెక్క తయారైతే ఎట్లా వస్తుందని అడుగుతున్నాను. ఏ ఉద్దేశ్యంతో బ్యాంకులను తెరచినారు. ఎవరైతే వారి బంధువులు, అనుచరులు ఉంటారో, ఎలక్షన్‌లలో ఓటు వేసే వారికోసం, లేక వారికోసం ప్రాపగాండ చేసే వారికి యివ్వడమేనా అడుగుచున్నాము. కరప్షన్ చేసిన వాడు, లక్షలు కోట్ల రూపాయలు తినేసే చూశారు ఈ బ్యాంకులకు చైర్మన్‌గా వేస్తారా అని అడుగుతున్నాము. డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ బ్యాంక్స్‌కు ఒకప్పుడు కరీంనగర్ నుంచి జగపతిరావు అనే ఆయన చైర్మన్‌గా ఉండేవారు. లక్షలు కోట్లు తినేపారు. అటువంటి మనుష్యులను తీసుకువచ్చి వేశారు సెంట్రల్ కో—ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీస్‌కు. ఇదేనా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం అని అడుగుతున్నాను. వేదవాళ్ళకి యివ్వాలి అని గొప్ప శెప్పుతుంటారు. సెకెండరీ బ్యాంక్ వారు అంటే వేరు ఊరు ఉండద

వారి దగ్గర అర ఎకరా, ఎకరా ఉంటదు. వీకర్ సెక్షన్స్‌కు యిస్తున్నారా అని అడుగుతున్నాను. కోటాను కోట్లు తిన్నటువంటి దొంగలకా మీరు యిచ్చేది అని అడుగుతున్నాను. ఇటువంటివి ఏన్నో మీ దృష్టికి తీసుకువచ్చాము. ఇవన్నీ సర్దుకోవాలి; మినిష్టర్ అయిపోనాము, అని యివ్వొన్నెన్ని పనికి రాదని చెపుతున్నాను. ఎవరికో అందగా ఉండాలి, ఎవరినో ప్లీజ్ చేయాలి అంటే ఎంత మందిని ప్లీజ్ చేయగలరు ? పీజంట్స్ బ్యాంక్‌గా యిని తయారు కావాలంటే అక్కడ ఉండే వేదవారికి యివాలి. ఆటో రిక్షా వారికి యిచ్చారు ఎన్నో రిక్షా వారికి యిచ్చారు. ఎన్ని సైకిల్స్ యిచ్చారు. మీ దగ్గర ఎన్నో రకాలుగా బ్యాంక్స్ ఉన్నాయి గదా ఎవరెవరికి యిచ్చారు ? మాకు కరెక్ట్‌గా యిన్‌ఫర్మేషన్ కూడ అందులో యివ్వలేదు ఇంకొక విషయం. ఇప్పుడు 288 మంది సబ్-రిజిస్ట్రార్స్ ఉన్నారు. ఈ 288 మది సబ్-రిజిస్ట్రార్స్‌కూడ ఆంధ్ర మంచి ఉన్నారు. మొన్న రిజియనల్ మీటింగ్‌లో ఆంధ్రలో మేము తీసుకుంటామని చెప్పారు. దాంట్లో 82 మంది అక్కడ నుంచి వచ్చిన వారు ఇక్కడ ఉన్నారు. ఈ విధంగా జరుగుతూ వుంటే, యింత తెలంగాణావారి గతి ఏమిటి ? ఇంత యాటిటేషన్ నడిచినప్పటికి మంత్రులకు భయంలేదు ; ఎవరికీ భయం లేదు. మేము తెలంగాణా వారికి మేలు చేస్తామని చెబుతున్నారు గాని, అక్కడ 288 పోస్టు వున్నాయి ; ఇక్కడ 82 ఆంధ్ర రిజియన్ నుంచి వున్నారు. ఇక్కడి వారికి దొరకాలంటే, వారిని అక్కడకు పంపించి యిక్కడి వారికి యిచ్చి తీరాలి. ఇవ్వమని నేను బ్రతిమాలడంలేదు, మీరు యిక్కడి వారికి యిచ్చి తీరాలని చెబుతున్నాను. సమయం ఎక్కువ లేదు కాబట్టి యింతటితో, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను.

Sri Ch. Parasuram Naidu (Parvathi Puram) :—Sir, while I have a goed word for the present Minister for the energy and sincerity he is bringing forth, I have every pity and sympathy for him for he is asked to preside over a department which is inherently ineurable. It is impossible to make it a working proposition. I would like every hon. member sitting here to examine and review what has taken place all through the years that the department had come to function. For the last 50 or 60 years, this department is deve'oping day by day and crores of rupees have been allotted. My hon. friends sitting here have given a narrative, instance by instance, of the inumerable instances of misappropriation—every sort of crime.

The Department of Cooperation is exactly a 'Neti Birakaya'. There is absolutely no ,Neyi' in it. It is totally devoid of co-operation. I just want to bring to your kind notice the marketing society that is function, the co-operatives stores that isfa nctioning, the Super Bazaar, that is really functioning. What is the meant by co-operative department ? What is teh co-operation that they are drawing from the public ? Are there any funds drawn by way of deposits from the public ? After all Government money is given. Instead of a co-operative society, a Tahsildar may attend to that work. He will be an official who will be afraid, who can be subject to disciplinary action. The Reserve Bank is giving some money. Then it goes-to

the Central Bank. That money is given again to the different societies. They are giving them freedom and scope for any amount of misappropriation that a man is capable of misappropriating. Misappropriation is limited to a man's capacity to grab. One of my friends said that the definition of this co-operative socialism is the capacity of a man to grab. After all there is what is known as individual selfishness. There is a conflict between individual selfishness and the social need. He may no doubt start with a social motive. These three cannot be bridged up. The Communists have a method of it. I can understand it. It is a straight course of nationalisation. But what is it here? This is some thing of a hybrid system. It is a hybrid maize that can be tasted well. It is hybrid of ideas which are not clear. I do not think any officer can ever say straight that this department is a sucess. This department is a waste of public finances. I demand that this amount shall not be sanctioned, that this waste shall be prevented. I say it is a social crime that this money belonging to the public has been distributed at various levels for purposes of understood freedom. It is understood. I go to very fundamentals of it and say that the word: 'co-operation' is a misnomer. It is not co-operation. You can call it a credit aid body. Numerous corporations are functioning Therefore this department shall be scrapped branch, root and leaf and the department shall be disbanded.

(శ్రీ వి. సత్యనారాయణ :–అధ్యక్షా ఈ డిమాండుమీద చాలమంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యంగా మన మంత్రిగారు, బత్తిన సుబ్బారావుగారు యీ కో ఆపరేటివ్ యాక్టివిటీస్‌లో చాలా అనుభవంవున్న వ్యక్తి, రెండవది– యిందులో వున్న యిబ్బందులుకూడా ఆయనకు బాగా తెలుసు. అటువంటి సుబ్బారావుగారికి యీ పోర్టుపోలియో వుండడంవలన, వారు కొంత బాగు చేస్తారేమోనని ఆశకూడా కవబడుతున్నది. ఎందుకంటే–లైఫ్ అంటా కో ఆపరేటివ్ మూవ్‌మెంట్‌లో, ప్రత్యేకంగా వీకర్ సెక్షన్స్ కొరకు కృషిచేసిన వ్యక్తి కాబట్టి, అయితే, దురదృష్టవశాత్తు. ముఖ్యంగా మొత్తం సభ్యులయొక్క అభిప్రాయం చూసినప్పుడు–గత పాతికేళ్లుగా యీ కో ఆపరేటివ్ మూవ్‌మెంటును గ్రామాలలో నున్న భూస్వాములు, అలాగే రాజకీయవాదులు, పూర్తిగా స్వాతంత్ర్యం రాకముందు జస్టిస్ పార్టీలో ఉండి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్ టోపీ తగిలించుకొని రాజకీయ మతం పుచ్చుకున్న ఆ భూస్వాముల యొక్క, రాజకీయ దళారులయొక్క అక్టోపస్ గ్రిప్‌లో పడిపోయింది. ఈ సొసైటీస్‌ను ఆ అక్టోపస్ గ్రిప్ నుంచి బయటకు లాగాలంటే అది చాలా కష్టభూయిష్టమైన చర్య అవుతుంది. అందుకొరకు మంత్రిగారు ఆలోచించాలని, ప్రయత్నించాలని కోరుతున్నాను. వాటి పెంపెంటల్స్‌నుంచి ఈ సొసైటీస్ తప్పిస్తే లాభం లేదు; వాటిని పూర్తిగా నరికేస్తేతప్ప ఈ సొసైటీస్‌కు స్వాతంత్ర్యం రాదు ఇప్పుడున్న సొసైటీస్ కేవలం వున్నవారికే వుపయోగపడే విధంగా ఉన్నాయి. లేనివారికి ఏ మాత్రం కూడా ఉపయోగపడేవిధంగా లేవు. అందులో దీనికి మూలం–కేవలం యిక్కడ ఈసొసైటీలో యింత డబ్బు దుర్వినియోగం అయింది? అక్కడ వారు అంత కాజేశారు? అంటే బహు

తక్కువ ఎక్సపన్స్ వుంటాయి. అందుచేత, మూలంనుంచి యీ కోఆపరేటివ్ సొసైటీస్ యాక్టును సమూలంగా మార్చినప్పుడు మాత్రమే ఏమైనా చేయడానికి అవకాశముంటుందని మనవి జేస్తున్నాను.

(Mr. Speaker in the Chair.)

ఎలక్షన్ను పద్ధతిలోగాని, లేక ఒకసారి ఒక సొసైటీ ఒక పెద్దమనిషి చేతిల్లో పడితే ఆ చేతిలోనుంచి లాగడం ఎవరితరమూ కాదు. రెండు టర్మ్స్ కంటే ఎక్కువ వుండడానికి వీల్లేదని అన్నప్పటికి, ఆయన కాకపోతే ఆయన భార్య, ఆమెకాకపోతే వారి పాలేరు ఆ విధంగా వారి చేతుల్లోనే ఆ సొసైటి వుంటుంది తప్ప యింకోవిధంగా వారినుంచి బయటపడి ఆ సొసైటీ డెమొక్రటిక్ పార్టర్న్లోకి రాదు. ఈ రూల్సు ఆ విధంగా వున్నాయి అందుచేత యీ సొసైటీస్ రెయొక్క రూల్సును పూర్తిగా, ప్రజాస్వామిక పద్ధతులలో మార్చుచేస్తే తప్ప యీ ఈల్స్ పోగొట్టలేము. అందుకొరకు మంత్రిగారు తీవ్రమైన ఆలోచన చేసి, యీ సొసైటీస్ ఎవరికొరకు ఉద్దేశించబడ్డాయో, ఏ వేదవారికి సన్నకారు రైతాంగానికయితే ఉపయోగపడాలని ఉద్దేశించబడ్డాయో, పూర్తిగా వారికి ఉపయోగపడేట్లుగా యాక్టు ఉండాలి యాక్టులో ఉన్న నిబంధనలు అన్నీ కేవలం వున్న వారి కొరకే, ఆస్థి ఉంటేనేగాని అప్పులేదనే సిద్ధాంతం వుంది ; ఆస్థి లేని వారికి ఉపయోగము లేదు. గ్రామాలలో వ్యవసాయ కార్మికులున్నారు, వారికి ఇళ్లువున్నప్పటికి వందరూపాయలు కూడ అప్పు యివ్వడానికి వీలులేదనే నిబంధన ఉంది. అందువేశ, మొత్తంగా యీ యాక్టును మార్చితేతప్ప, లేకపోతే ఇది వున్నవారికే ఉపయోగపడేవిధంగా వుంటుందితప్ప, చేవచర్లగాలకు ఆవరణలో ఏ మాత్రం ఉపయోగపడడం లేదని, ఇకముందు కూడా ఉపయోగపడదని మనవి జేస్తున్నాను. లేని మూలాన్నే మార్చాలితప్ప లేకపోతే యింత తినేశారు అంత తినేశారు అని గొంగళీలో తింటూ...అన్నట్లుగా అనుకోవడంవలన లాభమే లేదు. ఉదాహరణకు లేజెస్టు రిపోర్టుమూడండి సుమారు 2 కోట్లరూపీ లక్షల రు. ఓవర్ డ్యూస్ ఉన్నాయి. అందులో కోటి చాటినవారు-విజయనగరం సొసైటీ 1.40 లక్షలు, రామచంద్రాపురం 1.10 లక్షలు; రాజమండ్రి 1.80 లక్షలు; పలూరు 1.6 లక్షలు, విజయవాడ 1.75 లక్షలు, గుంటూరు 1.89 లక్షలు, అన్ని టికంటె గుంటూరు టాప్ లో ఉన్నది, రమ్మన్నది. అనంతపురం జిల్లా ఒక కోటి 70 లక్షలు, కరీంనగరు 1 కోటి 70 లక్షలు మహబూబ్నగరు 1 కోటి 29 లక్షలు, హైదరాబాద్ 1 కోటి 40 లక్షలు. కోటి పైచిలుకర ఓవర్ డ్యూస్ వున్నవే యీ సొసైటీలన్నీ కూడా. 51 లక్షల రూపాయలకు తక్కువ డ్యూ ఉన్న సొసైటీ ఏదీ లేదు. వీటిలో దుర్వినియోగం చేసిన కేసులు వాలా ఉన్నాయి. ఆమోనియా సల్ఫేటు వంపకం చేసే బాధ్యత కూడా వీరికే యివ్వాలని ఒక పాలసీ తీసుకున్నారు. డబ్బు తీసేస్తున్న సొసైటీలు ఆమోనియా సక్రమంగా అందించలేకపోతున్నాయి. వడ్డీ నష్టమనే పేరుతో ఒక నెలలోపల డిస్ట్రిబ్యూట్ చేయాలని పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగునేల టన్నులు ఎలాటు అయితే ఒక్క నెలలో అందరికీ ఇచ్చేశారు. వాస్తవంగా రెండులకు ఆ నెలలో

అవసరం లేదు. ఆ సరుకంతా బ్లాకు మార్కెట్టులోకి, యితర రైతుల పేదతో వెళ్ళిపోయింది. నిజంగా అమోనియా అవసరం రైతులకు వచ్చేటప్పటికి సొసైటీ దగ్గర లేకుండా పోయింది. సొసైటీ ఆర్థిక స్థోమత లేదు. సెంట్రలు బాంకులుగా, ఏ సొసైటీలుగానీ దివాళా తీసే స్థితిలో ఉన్నాయి. ఎక్కువ భాగం మిసెప్రోప్రియేషను కేసులే. ఈ విషయంలో చర్య తీసుకోవాలంటే యాక్టుద్వారా డిపార్టుమెంటు ముందు ఎంక్వయిరీ చేసి తరువాత విచారణ కూడ పీరే, శిక్షణ వేయడం కూడా పీరే. సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతోంది. మిసెప్రోప్రియేషను కేసు డిపార్టుమెంటు పర్యవ్యు నుంచి తీసేయ్యబోతే సొసైటీకి నష్టం కలిగించే ఘటనలు కూడా ఉంటున్నాయి. అందువల్ల మిసెప్రోప్రియేషను కేసులు డిపార్టుమెంటు పర్యవ్యు నుంచి తీసేసి క్రిమినల్ కోర్టులకు యివ్వాలి. ఇందుకనుగుణంగా చట్టం మార్పుకపోతే యీ యిబ్బంది మనవిచేస్తున్నాను. పశ్చిమ గోదావరి జిల్లా మార్కెటింగు ఫెడరేషను 22 లక్షల రూపాయల నష్టంలో ఉంది. 7 సంవత్సరాల క్రితం యీ సభలో నేను లాస్ ఎందుకు వచ్చింది అని అడిగితే గాలివానవల్ల అమోనియా కరిగిపోయింది అన్నారు. అప్పుడు రెండు లక్షల లాస్ చూపించారు. అమోనియా కరిగిపోతే బస్తాలు కూడా లేవు, బస్తాలు కూడా కరిగిపోయాయా—ఆ రిపోర్టు వ్రాసిన ఆఫీసరు మీద చర్య తీసుకోలేదు. ఆ నష్టం యిప్పటికి 22 లక్షలకు పెరిగింది. అట్లాగే గుంటూరు సొసైటీ ఉంది. తెలంగాణాలో కూడా లక్షల కొలది రూపాయల మిసెప్రోప్రియేషను జరిగింది. క్రితం సంవత్సరం యిచ్చిన రిపోర్టు ప్రకారం 1 కోటీ 20 లక్షల రూపాయల ఓవర్ డ్యూ కాకుండా 1 కోటీ 20 లక్షల మిసెప్రోప్రియేషను కేసులు ఉన్నాయి. ఇదంతా మిసెప్రోప్రియేట్ చేసేవారెవరు? పేదవారా, చిన్న ఉద్యోగులా అంటే కాదు. సొసైటీ ప్రసిడెంటు, సెంట్రలు బాంకు డైరెక్టర్సు, సెంట్రలు బాంకులు అధ్యక్షులు—ప్రతివారు కూడా బాగా ఆస్తిపరులే. వ్యాపారంలో అందవేసిన చేతులే. ఒకసారి యీ మిసెప్రోప్రియేషను చేసిన వ్యక్తుల యొక్క చరిత్ర చూచినా, వారి ఆస్తులు చూచినా వారు బాగా వున్నవారే అయి వున్నారు. కో-ఆపరేటివు డిపార్టుమెంటు ద్వారా పేదవారికీ, నన్నకారు, చిన్నకారు రైతులకూ, బలహీనవర్గాల వారికి సహాయం చేయాలనేది పాలసీ. తద్విన్నంగా ఎవరంతా కూడా యీ సమాజాన్ని కొట్టుతినేవారి చేతులలోకి పోయింది. దీనిని ఆపాలంటే—ఏ టెక్నికల్ పాయింటుతోనో విచారణలో దీనిని కొట్టేయడం జరుగుతోంది. ప్రజల డబ్బు దుర్వినియోగం అవుతోంది కాబట్టి దీనికి మూలకారణమైన చట్టాన్ని మార్పు చేయవలసి వుంటుంది. అప్పుడు తప్ప దీనిని పరిష్కారం చేయలేము కాబట్టి మంత్రిగారు దీనిని లోతుగా పరిశీలించి చేయాలని కోరుతున్నాను. కాడేవల్లిగూడెంలో కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీ ప్రసిడెంటు 70 వేల రూపాయలు తినేశాడు. దానిమీద ప్రభుత్వానికి కంప్లయింటు వచ్చింది. మూడు సంవత్సరాల నుంచీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. ఆయన చేతిలో ఒక మిల్లు ఉన్నది. బ్లాక్‌మనీ యిస్తేగానీ కాంట్రాక్టు యివ్వరు. ఆ మిల్లు నడపడానికి ఎవరూ కాంట్రాక్టుకు రావడం లేదు. మిల్లులో వున్న సామానులు సెకండ్ హాండువి. ఇది ప్రభుత్వానికి తెలుసు. ఎంక్వయిరీ చేసింది. 70 వేల రూపాయలు దుర్వినియోగం చేశాడని తెలుసు. మూడు సంవత్సరాల నుంచీ ఆ ప్రసిడెంటును ఏమీ చేయలేక

ప్రోయారు, ఓసీసం రిమూవ్ చేయలేకపోయారు. ఇటువంటివి వందలకొలదీ ఉదాహరణలు యివ్వవచ్చు. ఇటువంటి దుస్థితిలో వున్న దిపార్టుమెంటును బాగు చేయాలంటే మూలమైన చట్టములో మార్పు రావాలి. లేకపోతే ఏకైక ఎన్ని మాటలు చెప్పినా, ఎంత సదుద్దేశమున్నా కూడా సాధ్యం కాదని మనవిచేస్తున్నాను. మంత్రిగారు ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకొని ఆలోచించాలని కోరుతున్నాను. జలహీనవర్గాలకు సహకారం, సహాయం చేయాలనేది ముఖ్యమైన పాయింటుగా మంత్రిగారిచ్చిన నోటులో ఉంది. కాంట్రాక్టు లేబరు కో-ఆపరేటివు సొసైటీలు పెట్టడం జరిగింది. తాడేపల్లిగూడెంలో చాలా ఆదర్శప్రాయమైన కాంట్రాక్టు లేబరు సొసైటీ పెట్టడం జరిగింది. అది ఎఫ్. సి. కి ఎగుమతి, దిగుమతి కార్యక్రమాలు చేస్తుంది. అది లాభాలలో నడుస్తోంది. కాని కో ఆపరేటివు డిపార్టుమెంటువారుకానీ, సెంట్రలు బాంకుగానీ, రాష్ట్రప్రభుత్వంగానీ వర్కిన్ యివ్వడం లేదు. పిగకూడా కాంపిటీషనులో నిలిచి చెండరు పెట్టుకొని యితరులు ఎంత చెండరు పెడుతున్నారో అంతకంటే ఎక్కువపెడితేతప్ప పిరికి రారు. పేదవారు సొసైటీగా ఏర్పడినప్పటికి - ఏర్పరిచేవారికి ఫస్టు ప్రయారిటీ యివ్వాలి. యావరేజి రేటు ప్రకారం పీరికి ప్రయారిటీ యివ్వాలని ప్రభుత్వం నుంచి ఒక డైరెక్షను యిస్తేనేగాని ఆ సొసైటీలు ముందుకురావు. పీరు కాంట్రాక్టర్లుతో, ఉన్నవారితో పోటీ చేయలేరు. పేదవారి సొసైటీలను పైకి తేవాలనుకున్నప్పుడు యీ యాస్పెక్టు పరిశుభ్రానికి లేకపోతే ప్రయోజనం ఉండదు. రిక్షా పుల్లర్సు కో ఆపరేటివు సొసైటీలున్నాయి. మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోవున్న రిక్షాపుల్లర్సు అంతాకూడా యీ కో ఆపరేటివు వ్యవస్థలోకి రావడానికి ఒక డ్రైవ్ చేయాలి. బలహీన వర్గాలవారు వేరే గత్యంతరంలేక రిక్షాలు త్రొక్కుకునే స్థితికి వచ్చారు. కోటి 20 లక్షల రూపాయలు దుర్వినియోగం చెస్తున్న పెద్దలనుంచి ఆ డబ్బు వసూలుచేసి యిటువంటి సొసైటీలను ఎంకరేజి చేయడానికి యిస్తే పేదవారు బాగుపడతారు. పేదవారిలో నూటికి 99 మంది సొమ్ములు తినేసి పారిపోదామనేవారుండరు. అట్లూపోతే వారి వృత్తే, వారి జీవనమే పోతుంది. వాయిదాలమీద యిస్తాడు, కాని మొత్తం కలుపించాలనే ఆశ వాళ్ళకు ఉండదు. మొత్తం పనులన్నీకూడా కో ఆపరేటివు మూవ్‌మెంటులోకి తేవడానికి మంత్రిగారు ఒక మాస్టరుప్లాను ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. డిజేబుల్డు, వికర్ సెక్షన్సు అంటున్నారు. ఈ మధ్య యూత్ సొసైటీస్ వస్తున్నాయి. వాటికికూడా తగిన సహకారం యివ్వవలసి వుంటుంది. కో ఆపరేటివు శాఖామంత్రిగారు రిక్షాపుల్లర్సు సొసైటీస్, అంకల సొసైటీలు, కూలికాంట్రాక్టు లేబరు సొసైటీలు, లేడీసుకు సంబంధించిన వృత్తుల సొసైటీలు- వీటి విషయంలో శ్రద్ధ తీసుకుంటున్నట్లు అర్థమవుతోంది కానీ అది చాలదు, యింకా ఎక్కువశ్రద్ధ తీసుకోవాలి. ఈ సొసైటీలలోవున్న ఫ్రాడ్, పెత్తందారుల చేతులలోవున్న అధికారం తీసేయడంకోసం ప్రభుత్వం యీ చట్టాన్ని మార్చాలి. సోషలిజం కబుర్లు చెప్పినా, వికర్ సెక్షన్సుకుకానీ డబ్బు అవసరంవున్న పేదవారికిగానీ యీ చట్టంలో మార్పులు తేకపోతే యీ సొసైటీలద్వారా సహాయము

చేయలేము. ఈ మాత్రపు కావాలని కోరుతూ, యీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ నేను సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) పి. సుబ్బారావు :—లధ్యక్షా, ఈ సహకార పద్దుపై దాదాపు 20మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. చక్కని సూచనలుకూడా చేశారు. కొంత విమర్శకూడా చేయడం జరిగింది. చాలా సంతోషం. వారందరికీకూడా నేను అభినందిస్తున్నాను. సహకార ఉద్యమమనేది ప్రజల ఉద్యమం. ఇది సక్రమంగా జరగాలంటే దీనికి ప్రజల సహకారం కావాలి. ముఖ్యంగా గౌరవ సభ్యుల సహకారం ఎంతైనా అవసరం. ఈ సంస్థలలో పనిచేసే ఉద్యోగస్థులు చిత్తశుద్ధితో పని చేయవలసిన అవసరంకూడా ఎంతైనా వున్నదని మనవి చేస్తున్నాను. కో ఆపరేటివ్ మూవ్‌మెంటు జయప్రదం కావాలంటే We want both officials and non-officials to work with a high sence of duty, service, integrity, honesty and dedication. ఇందులో పనిచేసే ఉద్యోగస్థులుకానీ అధికారులు కానీ నిజాయితీతో పనిచేయాలి. చిత్తశుద్ధితో పనిచేయాలి. క్రమశిక్షణతో పనిచేయాలి. ఆ రంగం ద్వారా మనం అనుకున్న లక్ష్యాలను చూతకొనగలమని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు ఎక్కువ మంది మిస్ ఎప్రాప్రియేషన్, అవినీతి గురించి ఎక్కువగా చెప్పారు. మన రాష్ట్రంలో దాదాపు 80 వేల సొసైటీలు వరకు ఉన్నాయి. వాటిలో కొద్ది సొసైటీలు సక్రమంగా నడవనంతమాత్రంచేత మొత్తం సహకార ఉద్యమం సరియైనది కాదని అనడం న్యాయంకాదు. కొద్ది సొసైటీలలో కొన్ని అవకతవకలు, మిస్ ఎప్రాప్రియేషన్ వంటివి జరుగుతున్న మాట నిజమే.

(శ్రీ) సి. వి. కె. రావు :—కొద్ది సొసైటీలు కాదు, ఎక్కువ సొసైటీలని అన్నాం.

(శ్రీ) పి. సుబ్బారావు :—80 వేల సొసైటీలున్నాయని అన్నాను. కొద్ది చోట్ల అవకతవకలు జరుగుతున్నమాట వాస్తవమే. అటువంటి చోట్ల వారు ఏ పార్టీ వారైనా ఎంతపెద్ద వారైనా, అధికారులైనప్పటికి అనధికారులైనప్పటికి, వారిని రక్షించడానికి ఏవిధమైన ప్రయత్నం చేయడంలేదని మనవి చేస్తున్నాను. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం మాత్రమేకాదు, మా డిపార్టుమెంట్ ఉద్యోగులను పిలిచి సాధ్యమైనంత త్వరలో అటువంటివి పరిష్కారం చేయాలని అటువంటివి గట్టిగా అరికట్టడానికి ప్రయత్నం చేయాలని స్వయంగా మాట్లాడడంకూడా జరిగిందని మనవిచేస్తున్నాను. ఇందులో పెద్దవారని కాని ఈ పార్టీ ఆ పార్టీ అని కాని తారతమ్యం చూపడం ఉండని తప్పు చేసిన వారెవరైనా కఠిన శిక్షకు గురికాక తప్పదని మనవిచేస్తున్నాము ఖాధ్యులైనవారిపై సివిల్ యాక్షన్ మాత్రమేకాక క్రిమినల్ యాక్షన్‌కూడా తీసుకుంటామని తమ విధులను సక్రమంగా నిర్వహించకుండావుండే ఉద్యోగులపై కూడా రెండు విధాలైన యాక్షన్ తీసుకోడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. మిస్ ఎప్రాప్రియేషన్ గురించి సభ్యులు ఎంత ఆదుర్దాతో ఉన్నారో

అంతకంటే ఆదుర్దా ప్రభుత్వానికికూడా వుంది. కాధ్యులైన వారిని దాచిపెట్టడం కాని రక్షించడం కాని ప్రభుత్వం చేయదని వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. (శ్రీ)కృష్ణ :—చాలా ధైర్యంగానే చెప్పారు. సంతోషం. గత సంవత్సరం శాసన సభలో చెప్పిన దానిని బట్టి రాష్ట్రంలోని 20 జిల్లాలలోని డి.సి.ఎం.ఎస్ లలో ఒక్క దాని కూడా లాభం రాలేదని చెప్పారు. బ్లాక్ మార్కెటు నడుకులమీదనే నష్టం వచ్చిందంటే మిస్ పాపిపిడేషన్ అన్నమాటే కదా. అందుచేత మంచి సొసైటీ అన్నది ఎసెసైజ్ అనుకుని మిస్ఎపాపిపిడేషన్ ఎక్కువగా వుందనుకుని మీరు ధైర్యంతో ఏమైనా శాసుచేయగలరు.

శ్రీ బి. సుబ్బారావు :—తప్పకుండా. సివిల్, క్రిమినల్ చర్యలు రెండూ తీసుకుంటామని చెప్పాను. జాప్యం లేకుండా చర్య తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. ఇంతకుముందే ఒక సీనియర్ ఆఫీసరును పిలిపించి ఎక్కడెక్కడ ఏమి జరిగింది రిపోర్టు ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఒక రిపోర్టుకూడా వచ్చింది. ఎంతవరకు చర్య తీసుకోవాలో తీసుకుంటాము, జాప్యం చేయడం కాని ఎవరికో అనుకూలంగా చేయడంకాని జరుగదని మనవిచేస్తున్నాను. చిన్న చిన్న కారు రైతులకు రుణాలు అందడంలేదని చాలామంది సభ్యులు చెప్పారు. పూర్వం ఈ ఉద్యమం పాత బకాయిలు రైతులు చేసినప్పుడు బకాయిలు తీర్చడానికి మాత్రమే ఉపయోగపడేది. ఈ నాడు పరిస్థితి అలాకాకుండా ఎల్.ఎమ్.బిలు ఉన్నాయి. వాటిద్వారా రైతులకు కావలసిన దీర్ఘకాలిక రుణాలు కోట్లకోలది రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. ఎల్.ఎమ్.బిల ద్వారా 18 కోట్ల రూపాయిలు ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతోంది. అందులో ఎక్కువ భాగం రైతులు ట్రాక్టర్లు కొనుక్కోవడానికి, బావులు తవ్వుకోడానికి పంప్ సెట్స్ కొనుక్కోడానికి, భూమి మరమ్మత్తులకు ఇవ్వడం జరుగుతోంది. నాగార్జునసాగరు కెనాలు క్రింద పోచెంపాడు ప్రాజెక్టుకు క్రింద తుంగభద్ర హైలెవెలు కెనాలు క్రింద ఆయకట్టు రైతులకు భూమి మరమ్మత్తులకు చాలా భాగం డబ్బు ఇవ్వడం జరిగిందని మనవిచేస్తున్నాను. దీనికి తోడు అదనంగా వరల్డ్ బాంకునుంచి 18 కోట్లు తెచ్చి రైతులకు యిరిగేషనుకు 10 కోట్లు, ట్రాక్టర్లకు 4 కోట్లు, భూమి మరమ్మతులకు 4 కోట్లు, పంచడం జరుగుతోందని మనవిచేస్తున్నాను. శ్రీకాకుళం, నల్గొండ, కడప జిల్లాలలో స్మాల్ ఫార్మర్స్‌కు విశాఖపట్టణం, నల్గొండ జిల్లాలలో మార్జినల్ ఫార్మర్సుకు ప్రత్యేకమైన స్కీములు తయారు చేసారు. స్మాల్ ఫార్మర్స్‌కు యిచ్చే డబ్బులో నూటికి 25 వంతులు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతోంది. మార్జినల్ ఫార్మర్సుకు యిచ్చే దానిలో 80 పర్సంటు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతోంది. పార్టుటరం, మీడియం టరం, లాంగ్ టరం—మూడు రకాలుగాను అప్పులు ఇవ్వడం జరుగుతోంది. భూమి మరమ్మత్తులతో పెద్దబావులు త్రవ్వడానికి కాయగూరలు పండించడానికి పళ్ళతోటలు కొనుక్కోడానికి లోన్స్ ఇవ్వడం జరిగింది. వ్యవసాయ కూలీలను కూడా మార్జినల్ ఫార్మర్స్‌లో చేర్చి లోన్స్ ఇవ్వడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

